# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 18, మే 2025 16 పేజీలు




## మావోయిస్టుల కోటకు బీటలు..!

2 లో..

ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్టు

ఎస్పీ సమక్షంలో 8 మంది మావోయిస్టు సభ్యుల లొంగుబాటు

భారీగా ఆయుధాలు స్వాధీనం

ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త : తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దులు కర్రెగుటలలో జరుగుతున్న క్యూబింగ్ తో మావోయిస్టులు ఆత్మరక్షణలో పడ్డారనీ తెలుస్తోంది. ఈ క్రమంలోములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి నిషేధిత సిపిఐ మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తలిగింది. చత్తీస్గఢ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు పోలీస్ స్టేషన్ పరిధుల్లో గల కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మావోయిస్టులను అరెస్టు చేశారు.కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం గొత్తి కోయ గూడెంలో అరెస్ట్ అయిన మావోయిస్టుల సంఖ్యతో కలిపి మొత్తం 20 మందికి చేరింది.

## ధరణితో రైతులు అరిగోస



2 లో..

- భూభారతి చట్టం.. రైతుల చుట్టం.
- దేశంలోనే భూభారతి రోల్ మోడల్..
- నాలుగు గోడల మధ్య ధరణి రూపొందించారు
- ఐదేళ్లలో పది లక్షల దరఖాస్తులు పెండింగ్
- రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం..
- రైతులను అధికారులు ఆత్మీయంగా, అక్కున చేర్చుకోవాలి
- బుగ్గారం రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగులేటి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: భూభారతి చట్టం రైతుల చుట్టమని, రైతులు, ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రారంభించారు.

## మినరలా.. జనరలా..



16లో

### వాటర్ ప్లాంట్లపై కానరాని అధికారుల తనిఖీలు?

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు,?..

ప్యూరిఫైడ్ వాటర్ పేరిట మాయ, ?


నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లను

మూసివేయాలని కోరుతున్న ప్రజలు






# ధరణితో రైతులు అరిగోస



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** భూభారతి చట్టం రైతుల చుట్టమని, రైతులు, ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష ్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ హాజరయ్యారు. రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేసిన మంత్రి, విప్, కలెక్టర్ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని, 18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామని, అక్కడ భూ సమస్యలకు సంబంధించి ఏమేం చర్యలు చేపట్టారావు తెలుసుకున్నామన్నారు. లక్షలాది మంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు ఆకాంక్షల మేరకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదవారికి న్యాయం జరగాలని, భూమి ఉన్న ఆసాములకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే అద్భుతమైన చట్టాన్ని తెచ్చామని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలిసి ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తిప్పలు పెట్టారని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల ఆఖరి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేస్తామని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని ఈ కార్యక్రమము ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రతి నియోజకవర్గానికి 3500 రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు కట్టించి ఇస్తామని, పేదల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 28 మండలాల్లో 28 గ్రామాల్లో భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, వీటిలో అత్యధికంగా సాదా బైనామాలకు సంబంధించిన భూ సమస్యలే వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, భూ సమస్యలు పరిష్కారం కాక కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందన్నారు. ధరణిలో ఉన్న లోపాల వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేకపోయాయని, గత ప్రభుత్వ హయంలో ఐదు సంవత్సరాల కాలంలో దాదాపు పది లక్షల భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు కంప్యూటర్లోనే ఉంచింది తప్పా పరిష్కారం చూపలేకపోయిందన్నారు. భూభారతి చట్టంలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని, భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు భూ పంచాయతీలు రాకుండా చట్టంలో పలు అంశాలను పొందుపరిచామని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా భూమిని సర్వే చేసుకునే రైతులకు సంబంధించి పాసుబుక్ లో మ్యాపులను పొందుపరుస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ ను కూడా పొందుపరుస్తామన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు రాకుండా కూడా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఇందులో భాగంగా 10956 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను కేటాయిస్తామని తెలిపారు. డిసెంబర్ 31 కి భూమి అమ్మకాలు..కొనుగోలు సంబంధించి పక్కాగా లెక్కలు తీసేలా భూభారతి చట్టంలో రూపొందించామని తెలిపారు. భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలు మెప్పు పొందే చట్టమని, అద్భుతమైన భూభారతి పథకాన్ని రైతులంతా చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు రైతులను ఇబ్బందులు పెట్టకుండా భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ధర్మపురి లో ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ప్రకటించే జాబితాలో ధర్మపురి పేరే మొదటగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ పాలన అంటేనే పేదల కష్టాలు తీరుస్తుందన్నారు. అదేవిధంగా ఎండపల్లి బీర్పూర్ మండలాలకు సొంత కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు రైతులను ప్రేమగా బాధ్యతాయుతంగా అక్కున చేర్చుకొని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి చట్టం..రైతులు సద్వినియోగం చేసుకోవాలి..ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్..రైతులు ఇబ్బందులు పడకుండా వారి భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణకుమార్ పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు తెచ్చిన ధరణి వల్ల రైతుల అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ధరణి వల్ల రైతులు అరిగోషపడ్డారని, భూభారతి చట్టం రైతులకు చుట్టమని చెప్పారు. రైతులు చట్టాన్ని ఉపయోగించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. గత పాలకుల నిర్వాకం వల్ల రైతులు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. ధర్మపురి లో రెవెన్యూ డివిజన్ కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఇందుకోసం మంత్రి సానుకూలంగా స్పందించారు. వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు, కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు ప్రజల అండదండలతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించానని తెలిపారు. నియోజకవర్గాన్ని అత్యుత్తమం గా తీర్చిదిద్దేందుకు నిరంతరం పాటుపడుతు న్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం గొప్పగా పనిచేస్తున్నది.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్..గతంలో ఎన్నడూ చూడని విధంగా కనివిని ఎరుగని రీతిలో పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా పని చేస్తున్నదని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు అహర్నిశలు కష్ట పడుతున్నారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ నిల నిర్మాణం సాధ్యమవుతుందన్నారు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం అద్భుతంగా ఉందన్నారు. భూభారతి చట్టం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమయంలో తనకు మాట్లాడే అవకాశం దక్కడం జీవితంలో మర్చిపోలేనని పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి.. గ్రామాల వారీగా పక్కాగాభూ రికార్డులు..జ గిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూరైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుగ్గారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, భూ సమస్యలకు సంబంధించి 844 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో అత్యధికంగా సాదాబైనామాకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయనీ, భూ సమస్యలను అన్నింటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. గ్రామాల వారిగా రెవెన్యూ రికార్డులు భూ రికార్డులు భద్రంగా ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని సమస్యల పరిష్కారానికి చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పలువురు రైతులకు భూమి హక్కు పత్రాలను అందించారు. అంతకుముందు మంత్రి శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి శేష వస్త్రం, గజమాలతో ఘనంగా సన్మానించారు

# మావోయిస్టుల కోటకు బీటలు...



**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త :** తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దులు కర్రెగుటలలో జరుగుతున్న క్యాబింగ్ తో మావోయిస్టులు ఆత్మరక్షణలో పడ్డారనీ తెలుస్తోంది. ఈ క్రమంలోములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి నిషేధిత సిపిఐ మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తలిగింది. చత్తీస్‌గఢ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు పోలీస్ స్టేషన్ పరిధుల్లో గల కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మావోయిస్టులను అరెస్టు చేశారు.కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం గొత్తి కోయ గూడెంలో అరెస్ట్ అయిన మావోయిస్టుల సంఖ్యతో కలిపి మొత్తం 20 మంది కి చేరింది.ఈ ఆపరేషన్‌లో ఐఎన్ ఎస్ ఏ ఎస్, ఎస్ఎల్ఆర్ 303 వంటి ఆయుధాలు, గ్రెనేడ్లు, బుల్లెట్లు, కమ్యూనికేషన్ పరికరాలు, డిజిటల్ డేటా సామాగ్రినీ పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు.మావోయిస్టులు అటవీప్రాంతంలో ఐఈడీలు అమర్చి ప్రజలను అడ్డుకునే ప్రయత్నాలు చేయడంపై పోలీసుల నిఘా పెంచి, సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులతో కలిసి నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టులు చిన్న చిన్న గ్రూపులుగా విడిపోయరనే సమాచారం ఆధారంగా మూడు విడతలుగా మావోయిస్టులను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.అరెస్టులలో భాగంగా 16 మే న వెంకటాపురం వద్ద 6 మంది మావోయిస్టులు అరెస్ట్ కాగా 17 మే ఉదయం వాజేడు మురుమూరు అటవీ ప్రాంతంలో 7 మంది మావోయిస్టులు అరెస్ట్,17 మే ఉదయం కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం గొత్తి కోయగూడెం గ్రామ సమీపంలో 7 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.16వ తేదీ వెంకటాపురం పిఎస్ పరిధి పాలెం ప్రాజెక్టు వద్ద అరెస్ట్ అయిన 6గురి వివరములు...కుంజం.లక్క, మారిగల.సుమతి, మడకం.కోసి, పోడియం.జోగి, మడవి.సీమ, ముసాకి.రంజు..17వ తేదీ ఉదయం వాజేడు పిఎస్ పరిధి మురుమూరు వద్ద అరెస్టు అయిన ఏడుగురి నిషేధిత మావోయిస్టుల వివరములు...కట్టం భీం, సోడి ఉంగి, వంజం ఒకే, హేమల సుక్కి, కుంజం ఉంగా, మడకం మాసే, పూణెం భీమే...17వ తేదీ ఉదయం కన్నాయిగూడెం పిఎస్ పరిధి గుట్టల గంగారం గొత్తి కోయగూడెం గ్రామ సమీపంలో అరెస్ట్ అయిన నిషేధిత మావోయిస్టుల వివరములు...కట్టం జోగ, పూణెం భీమే, నుప గంగి, హేమల సన్నీ,ఊకె మాస, పోడియం లక్క, ఉండం సోమడు ఉన్నట్టు పోలీస్ వర్గాల పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.అరెస్ట్ అయిన మావోయిస్టులు 20 మందిలో డివిజన్ కమిటీ సభ్యుడు (డివిసి) 1, ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం) 5, పార్టీ సభ్యులు (పిఎం)14 ఉన్నారు అని,వీరంతా గతంలో పలు తీవ్రమైన నేరాల్లో పాల్గొన్నట్లు వెల్లడించారు.ముఖ్యంగా 2017 నుంచి 2024 వరకు జరిగిన పలువురు పోలీసులపై అంబుష్ దాడులు, ఐఈడి పేలుళ్ళు, ఆయుధాల దోపిడీలు వంటి క్రిమినల్ ఘటనల్లో వీరి ప్రమేయం ఉన్నట్టు తెలిపారు. వీరి వద్దనుండి స్వాధీనం చేసుకున్న ఐఎన్ఎస్ఏఎస్ రైఫిళ్లు - 3, ఎస్ఎల్ఆర్ -4, 303 రైఫిల్ -1,ఇతర ఆయుధాలు - 4,గ్రెనేడ్లు - 2, లైవ్ బుల్లెట్లు - 180కి పైగా వాకీటాకీలు, రేడియోలు, పెన్ డ్రైవులు, మెమరీ కార్డులు, మావోయిస్టు భావజాలం సాహిత్యం, 58,155 నగదు స్వాధీనం చేసుకున్నారు.ములుగు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు నాయకులు, సభ్యులు ప్రభుత్వ సరెండర్ పాలసీని వినియోగించుకుని సమాజంలోకి వచ్చి శాంతియుత జీవితం గడపాలి అన్నారు. ప్రజలు మావోయిస్టులకు సహకరించకూడదని, సహాయం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.8 మంది మావోయిస్టు సభ్యుల లొంగుబాటు....ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న 8 మంది సభ్యులు శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ సమక్షంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి" అనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రభావితమై మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న 8 మంది సభ్యులు హింస మార్గాన్ని వీడి ప్రశాంత జీవితం వైపు అడుగులు వేశారు అని,వీరికి ప్రభుత్వం పునరావాసం, వైద్యం, ఆర్థిక సాయం వంటి సహాయాలు అందిస్తామని అన్నారు.లొంగిపోయిన వారిలో...మడకెం ఐతా !! ఉద్ధంసింగ్ - డివిజనల్ కమిటీ సభ్యుడు,తాము సన్నీ - పార్టీ సభ్యురాలు,కోవాసి దేవి !! సుమిత్ర - హెడ్ క్వార్టర్ కంపెనీ, ఓయం దేవి - పార్టీ సభ్యురాలు,సోడి ఐతే !! సంగీత - పార్టీ సభ్యురాలు, మడకెం కోసి - పార్టీ సభ్యురాలు,ముచ్చకి భామన్ - మిలీషియా సభ్యుడు,మడకెం ఐతే - పార్టీ సభ్యురాలు ఉన్నారు. వీరు మావోయిస్టు పార్టీ అగ్ర నేతల ఆదేశాల మేరకు చత్తీస్గడ్ రాష్ట్రంలో అనేక నేరపూరిత సంఘటనలలో పాల్గొన్నారు.పునరావాస పథకంలో భాగంగా వీరికి లొంగుబాటులో 24 గంటలలోపు రివార్డు నగదు పంపిణీ,వైద్య చికిత్స,పునరావాసానికి ప్రభుత్వ సహాయం,ఇతర అవసరాలకై శాశ్వత మార్గదర్శనం, లొంగుబాటు చేసిన మావోయిస్టు సభ్యులకు తక్షణ సహాయంగా రూ.25,000 చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు.

# ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేసి మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలి

**-రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి**

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేసి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా 2వ మహా సభలు జరిగాయి. జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షత వహించగా, సమ న్వయకర్తగా గాండ్ల మల్లేశం వ్యవహారించారు. సభలో పాల్గొన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్లు బి.రమాదేవి, మంథని సంజీవ రావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి



మాధన కుమారస్వామి మాట్లా డారు. సింగరేణి ఓపెన్ కాస్ట్‌ల విధ్వంసం, ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల శ్రమ దోపిడీ, దళితులపై, మైనారిటీ వర్గాలపై దాడులు, రాజ్య హింసకు వ్యతిరేకంగా జిల్లా కమిటీ పోరాటాలు నిర్వహించిందని అన్నారు. బెల్లి లలిత, మద్దిలేటి, నల్ల వసంత్, ఆకుల భూమన్న, గద్దర్ అమరత్వంతో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా జరిగాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయా లని, కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారంలో అన్యాక్రాంతమైన భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని తీర్మానించారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా పులిపాక రవీందర్, ఉపాధ్యక్షులుగా గాండ్ల మల్లేశం, సభ్యులుగా రాజు, అంజన్న, సుధాకర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి, విరసం కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఎరుకల రాజన్న, 2జెపాల్ సింగ్, పీక కిరణ్, పుల్ల సుచరిత, శ్రీపతి రాజగోపాల్, గూళ్ల రాజు, బత్తారి ఆంజనేయులు, పొన్నం రాజమల్లయ్య, సుధాకర్, సరేందర్, రామిళ్ల బాపు, గట్టన్న, జగన్, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రద్దు చేస్తే... కుటుంబాలు రోడ్డున పడతాయి

**- పెద్దపల్లి రైల్వే హమాలీ కోఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్ యాదవ్**

**-దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుంచి సుదూర ప్రాంతాలకు ప్యాసింజర్ రైళ్లలో ఎగుమతి, దిగుమతి రవాణా చేసే గూడ్స్ పార్సెల్ రవాణా సర్వీస్‌ను భద్రత లేదనే సాకుతో నిలిపివేస్తే దానిపై ఆదారపడున్న హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతాయని పెద్దపల్లి రైల్వే హమాలీ కో ఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్ యాదవ్ తెలిపారు. శనివారం పెద్దపల్లి రైల్వే స్టేషన్ సందర్శనకు వచ్చిన దక్షి ణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ 2జెన్‌కు గూడ్స్ షెడ్ హమాలీ కార్మికుల సమస్యలపై ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో గత 60 సంవత్సరాల క్రితం నుంచి రైళ్లలో పప్పులు, ఉప్పు, ఉల్లిగడ్డలు, చక్కెర, మిర్చి, రొయ్యలు, మోటార్ సైకిల్స్, తడకలు, డాలలు తదితర వాటిని రైళ్లలో ఎగుమతి, దిగుమతి గూడ్స్ పార్సెల్ చేస్తూ తాతలు తండ్రుల నుంచి నేటి వరకు ఉపాధి పొందుతున్నారని, కానీ గత కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి రైల్వే



స్టేషన్‌లో గూడ్స్ పార్సల్ రవాణా రద్దు చేసినట్లు ఆలస్యంగా అధికారులు పేర్కొన్నారని, గూడ్స్ పార్సిల్ సర్వీసును యధావిధిగా కొనసాగించి కార్మికులను ఆదుకో వాలని కోరారు. అదేవిధంగా రైల్వే గూడ్స్ పేడ్ హమలి కార్మికుల సౌకర్యార్థం రైల్వే వారు విశ్రాంతి భవనం నిర్మించారని, కానీ సరైన నీటి సౌకర్యం కల్పించలేదని, త్రాగునీటి సౌకర్యం అసలే లేదని, కార్మికుల సైకిల్లు, మోటార్ సైకిల్‌లకు రక్షణ లేకపోగా ఎండలోనే ఉంటున్నాయని, హమాలీ విశ్రాంతి గది వెనకాల డ్రైనేజీ నీళ్లతో దుర్గంధం వెదజల్లుతూ కార్మికులు భోజనం చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని, హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలైన నీరు, త్రాగునీరు, వెహికల్ స్టాండ్, సౌకర్యాలు కల్పించాలని,డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే హమాలి సంఘం డైరెక్టర్లు చిట్టవేణి మోహన్, చిట్టవేణి శ్రీశైలం, దాగేటి రవి, పాలేటి వెంకటేష్, దాగేటి శ్రీనివాస్,రాజేశం, సంపత్, రాజ్ మార్, రాజు, రాజేందర్, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సిబ్బంది కొరతతో ఖాతాదారులకు ఇబ్బంది

**గంటల తరబడి బ్యాంకులో ఖాతాదారులు**

గొల్లపల్లి , ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించే యూనియన్(ఆంధ్రాబ్యాంకు) బ్యాంక్ లో సిబ్బంది కొరత కారణంగా ఖాతాదారులకు సేవలందించడంలో ఆలస్యం కారణంగా గంటల తరబడి బ్యాంకులో వేచి చూడాల్సి వస్తుందని ఖాతా దారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధాన్యం అమ్మిన డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాలలో జమ అవుతుండటం,మహిళా సంఘాల సభ్యులు, ఖాతా దారులు నిత్యం వందల మంది బ్యాంకు కు వస్తుండడంతో సిబ్బంది కొరత కారణంగా ఖాతా దారులు బ్యాం కులో గంటల తరబడి వేచి చూడవలసి వస్తుం దని దానివల్ల సమయం వృధా అవుతుం దని ఇతర పనులు చేసుకోలేక పోతున్నామని ఖాతాదారులు వాపోతు న్నారు. బ్యాంకులో మేనేజర్ తో పాటు ఫీల్డ్ ఆఫీసర్ ,అసిస్టెంట్ మేనేజర్, క్యాషియర్ ఇతర సిబ్బంది అవసరం ఉండగా ప్రస్తుతం క్యాషియర్ గ క్లర్క్ నే కొనసాగిస్తున్నారు ఫీల్డ్ ఆఫీసర్, ఇతర సిబ్బంది ఖాళీలు ఉన్నాయి. అవసరం మేర సిబ్బంది లేకపోవడంతో ఉన్నవారిపై అదనపు భారం పడుతుండటంతో పాటు ఖాతాదారులకు ఆలస్యంగా సేవలందుతున్నాయని అలాగే బ్యాంకులో ఖాతాదారులకు ఖాతాబుక్కులను ప్రింట్ చేసే ప్రింటర్ చెడిపోవడం వల్ల లావాదేవీలు తెలుసుకోవడం ఇబ్బందికరంగా ఉందని బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు ఖాతా బుక్ ప్రింటర్ సైతం ఏర్పాటు చేయాలని ఖాతాదారులు కోరుతున్నారు.

## 31 పశువైద్యశాలలకు రూ.83 లక్షలు మంజూరు

మధిర మే 17 ప్రభాతవార్త:

మధిర నియోజకవర్గంలో 31 పశువైద్యశాలల మరమ్మతులకు గాను రూ.82.50 లక్షల నిధులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. మధిర నియోజకవర్గంలో ప్రతిపాదిక ఇందిరమ్మ డైరీ త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో, గ్రామీణ ప్రాంతంలో పశువైద్యశాలలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన మేరకు పశువైద్యశాలల కు తక్షణం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేసినట్లు సమాచారం.




# ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్ర వాహన దారుడి మృతి

**వేములవాడ నంది కమాన్ వద్ద జరిగిన ఘటన**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనదారుడిని ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన వేములవాడ మండలం నందికమాన్ వద్ద చోటుచేసుకుంది. కోనరావుపేట మండలం కొలనూరు కు చెందిన కూన తిరుపతి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శనివారంవేములవాడ మండలం కొడుముంజలోని అత్తగారి ఇంటికి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో కొలనూరు వెళ్తుండగా నంది కమాన్ వద్ద రోడ్డు దాటే క్రమంలో సిరిసిల్ల నుంచి కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఆర్టీసీ బస్సు కొంత దూరం ద్విచక్ర వాహనంతో పాటు తిరుపతిని ఈడ్చుకెళ్ళడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# చేతగాకనే అనుచిత వ్యాఖ్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీని నడిపే చేతగాకనే టిపిసిసి అధ్యక్షుడు మహేష్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని భారతీయ స్వదేశీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శీలం శ్రీనివాస్ ముదిరాజ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తన నియోజక వర్గంలో పేద వారి ఇండ్లు కూల్చడం పట్ల పేదల పక్షాన అండగా నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఆయన మాటలను వక్రీకరిస్తూ టిపిసిసి అధ్యక్షుడు ముదిరాజ్ కులాన్ని కించపరుస్తూ ఈటెలపై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిరచారు. అదేవిధంగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రౌడీ లాగా ప్రవర్తిస్తూ రోడ్డుపై తిరుగనివ్వనని వ్యక్తిగతంగా దూషించడాన్ని ఖండిరచారు. మరోసారి ముదిరాజ్ కులాన్ని గానీ, ఎంపీ ఈటెల రాజేందర్‌ను గానీ విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# మడెలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

గొల్లపల్లి ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలంలోని చిలువకోడూరులో మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శనివారం రోజున ఘనంగా ప్రారంభమయ్యాయి. మహోత్సవాలు సోమవారం వరకు నిర్వహించనున్నట్టు రజక సంఘం అధ్యక్షులు తెలిపారు శనివారం స్వామివారి విగ్రహాలను మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చి పూజలు ప్రారంభించారు. ఆదివారం నిత్య పూజలు సోమవారం స్వామివారి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కొడిత్యాల లింగయ్య, జైనా గంగయ్య,పోగుల మల్లయ్య,కొడిత్యాల పోచయ్య,రాజేశం, ప్రభు,రామయ్య, తిరుపతి సంఘ సభ్యులు, మహిళ లు పాల్గొన్నారు

## భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

మరిపెడ,మే17,ప్రభాతవార్త:

వరంగల్‌లోని ఇస్లామియా కాలేజి గ్రౌండ్‌లో నేడు సాయంత్రం 6గంటలకు జరుగబోయే నూతన వక్ఫ్ బోర్డు చట్టాని రద్దు పరుచటకై తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయా లని రెహామాన్య మసీద్, అధ్యక్షులు సయ్యద్ సర్వర్, ఉపాధ్యక్షులు ఎస్.కె యాకు బ్‌పాషాలు ముస్లిం సొద రులకు పిలుపునిచ్చారు.

# హిందూ మహాసభను విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



విశ్వహిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొండగట్టులో ఈ నెల 22న శ్లోక ఫంక్షన్ హాల్ లో రమేష్ స్వామి ఆధ్వర్యంలో జరగబోయే హిందూ మహాసభను విజయ వంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు. పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో మహా సభ వాల్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ మహాసభలో ముఖ్య వక్తలుగా సామాజిక సమరత ప్రాంత ప్రచారకులు అప్పాల ప్రసాద్ జీ, ..శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి, బైలుర్ యోగేశ్వర్ ప్రభు జీ, శ్రీ శ్రీ శ్రీ సద్గురు మహదేవ్ స్వామీజీ, అమోఘ్ దేశపతి లు పాల్గొననున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల జగన్ జీ, వోడ్నాల రామారావు, గట్ల శివ కుమార్, చెట్పల్లి శంకర్, గట్ల ప్రకాష్, చింత సూర్య నారాయణ, అమర్ నాథ్, విఘ్నేష్, సంపత్, విజయ్ ,సురేష్, అనిల్, రంజిత్, శశి, సాగర్, ప్రదీప్, ప్రవీణ్, జగదీష్, రాజేశ్వర్ రావు, కొత్త గణేష్, లింగ ఉదయ్, హిందూ బంధువులు పాల్గొన్నారు.




## నిల్వ ఉంచిన పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త :



రెస్టారెంట్, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో నిల్వ ఉంచిన పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ హెచ్చరించారు.ఆయన ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది శనివారం కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు టిఫిన్ సెంటర్లు లలో తనిఖీ చేపట్టారు. పలు హోటళ్లు లో నిల్వ ఉంచిన ఆహారపదార్థాలు స్వాధీనం చేసుకున్నారు . రెస్టారెంట్లు, బేకరీలు టిఫిన్ సెంటర్లు లలో సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని రూ 23వేల జరిమానాలు విధించారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ సంచులు వాడొద్దని బట్ట సంచులు వాడాలని సూచించారు . ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది , రాజు, జవాన్ రమేష్, రాజేష్ లు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కొమిరెడ్డి దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి


కోరుట్ల, ప్రభాతవార్త :



నియోజకవర్గంలో కొమిరెడ్డి దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అరుదైన దంపతులు కొమిరెడ్డి దంపతులని కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాటం చేసిన ఈ దంపతుల కాంస్య విగ్రహాలను కోరుట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలన్నారు. వారి విగ్రహాల ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. ఇట్టి విగ్రహాల ఏర్పాటుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి సముచితమైన స్థలం చూడాలని విగ్రహాల తయారీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభించే విధంగా అట్టి కమిటీ బాధ్యతలు తీసుకోవాలన్నారు.

## శిక్షణ పొందిన కూలీలకు సర్టిఫికెట్ల ప్రధానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న కూలీలకు ఉన్నతి ప్రాజెక్టు ద్వారా ఆర్ఎస్ఈటిఐ కరీంనగర్ ఆధ్వర్యంలో ఫాస్ట్ ఫుడ్ శిక్షణ కార్యక్రమం 6 రోజుల పాటు నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకొన్న కూలీలకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జేడీఎం ఈజీఎంఎం డి.జయ భారతి, ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ సంపత్, ఏపీవో మమత, ఏపిఎం శంకరయ్య, ఆర్ఎస్ఈటిఐ ట్రైనర్ స్వప్న, ఈజీఎంఎం కోఆర్డినేటర్స్ భూమేష్, అపర్ణ, జెఆర్పి ఈజీఎంఎం రమేష్, కోరుట్ల, మేడిపల్లి, రాయికల్, కథలాపూర్ మండలాల కూలీలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని సంగెం గ్రామ గీత కార్మిక సహకార సంఘం ముందు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి భూమి పూజ శనివారం చేపట్టారు. ఈ భూమి పూజను గీతా కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు మండల్ గీతా కార్మిక నాయకులు, సంగెం గ్రామానికి చెందిన గీతా కార్మిక అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లతోపాటు కుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో గీత కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, గొల్లపల్లి రామ గౌడ్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి నాయన శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగునూరి గంగాధర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు రాజనర్సయ్య గౌడ్, గ్రామ గీతా కార్మిక సంఘం అధ్యక్షులు సుదవేణి భూమయ్య గౌడ్, పల్లె ప్రకాష్ గౌడ్, ముంజ లింగముగౌడ్, పోతుగంటి వెంక గౌడ్, పెద్ద లింగముగౌడ్, మంగ లింగాగౌడ్, రంగు గణేష్ గౌడ్, ముంజ రాజగౌడ్, సుధా వేణి మహేష్ గౌడ్, రంగు శంకర్ గౌడ్, కుంట నాగరాజుగౌడ్, ముంజ ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీని సందర్శించిన జిల్లా అధికారి

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా కళాశాల విద్యకోసం ఎదురుచూస్తున్న మండలాల ప్రజలకు ఊరట నిచ్చే విధంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో శనివారం మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులను పరిసరాలను జిల్లా అధికారి నారాయణ శనివారం పరిశీలించారు. ఈ విద్యా సంవత్సర నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం తరగతులను ప్రారంభించడానికి కావలసిన మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సహకారంతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపెల్లి మండలాల మార్కెట్ కమిటీ చెర్మన్ మాదం వినోద్, అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపెల్లి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మండల ఉపాధ్యక్షులు మార్గం నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు బలగం రాజేష్, మార్గం నవీన్, గంగశేకర్, రాజు, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వైద్య కళాశాల అతిథి గృహంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్నొతం రాజం, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, సైదు గంగాధర్ తదితరులు ఉన్నారు.

## నారాయణ కుటుంబానికి పరామర్శించిన సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

కోరుట్ల మండలంలో ని సర్పరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ



మావోయిస్టు నేత పల్లె నారాయణ మృతి చెందడంతో ఆయన ఆయన కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, వారి బృందం సభ్యులు పలువురు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రైతు కూలి సంఘం ఏర్పాట్లు తో పాటు జగిత్యాల జైత్రయాత్ర నడిపిన సమయంలో కీలక పాత్ర పోషించి లేక భూ పోరాటాలు ఉద్యమాలు దున్నేవాడికే భూమి కావాలని కూలీలకు వేతనాలు చెల్లించాలని, పెట్టి సాకిరి విముక్తి కావాలని 1971 పూర్వం మావోయిస్టు నేతలతో కార్యక్రమాలు నడిపినని అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నారని వారి సేవలో ఈ ప్రాంతానికి మమేకమైనవి కొనియాడారు. భార్య, కుమారుడు పేద స్థితిలో ఉన్నారని ఆయన కాలేయం మనకు ఆపరేషన్ అయి రెండు లక్షలు ఖర్చు చేసినట్టు అయినా పల్లె నారాయణ మరణించడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ప్రభుత్వం తరఫున సీఎం ఫండ్ నుండి ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, సిపిఐ జిల్లా నేతలు వెన్న సురేష్, ఇరుగురాల భూమేశ్వర్,సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, కార్యదర్శులు ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, ఎండి ఉస్మాన్, ఏ రాధా, చిన్నవేని దశరథం, సాంబార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భీముని దుబ్బ లో సన్న బియ్యం పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ ప్రాంతం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజలు కూడా సంపన్న వర్గాలతో సమానంగా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రము లోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, ఆడెపు మధు, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, రిజ్జు సైదు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

## రెవెన్యూశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. శని వారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో భూభా రతి సదస్సు కు హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డికి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి, శాలు వాలతో సన్మానించి పెన్షనర్స్ సమస్యలను విన్నవించారు. పెండింగ్ డి ఏ లు, పెన్షనర్స్ కు రిటైర్మెంట్ ప్రయోజనాలు, ఈ హెచ్ ఎస్ అమలు, సీ పి ఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు తదితర సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ముగ్గురు ఐ ఏ ఎస్ అధికారులతో కూడిన కమిటీని ప్రభుత్వం నియమించిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు కే కృష్ణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాది. కారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం డి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే సత్యనా రాయణ, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, మెట్ పల్లి అధ్యక్షుడు వి. ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## శీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లక్ష్మీగణేష్ మందిరం సభ్యులచే సత్సంగం

జగిత్యాల అర్బన్, ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం నిజామాబాద్ రోడ్ లో గత నెల నూతనంగా నిర్మించి ప్రాణ ప్రతిష్ట జరిగిన గోదా పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మరో 10 రోజుల్లో జరగబోయే 41 రోజు మండల వేడుక సందర్భంగా శనివారం లక్ష్మీగణేష్ మందిరం సభ్యులచే ప్రత్యేక సత్సంగం ఏర్పాటు చేశారు. ఎంతో మంది భక్తులు భజనలు పాడి తరించారు. 41వ రోజు వేడుక పురస్కరించుకొని ఈ నెల 17 న స్థానిక వైశ్య భవన్ నుండి గోదా పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్ర ఉంటుందని పాదయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు నాలుగు రోజుల క్రితం వరకు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల ప్రసాదాలను కూడా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మీ గణేష్ మందిర సభ్యులు, యాంసాన్ని మహేష్, ట్రస్టు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా భక్తులందరికీ ఆలయం తరఫున అల్పాహారం అందించారు.

## ఉచిత ఓపి వైద్య సేవలు హెల్త్ పోస్టర్ ప్రారంభించిన డాక్టర్ సురేష్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:



సైనికులకు వారి కుటుంబ సభ్యులకు సన్ షైన్ హాస్పిటల్ ఉచిత ఓపి వైద్యసేవలకు సంబందించిన హెల్త్ పోస్టర్ శనివారం ఆవిష్కరించిన సన్ షైన్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ టి . సురేశ్ కుమార్ ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ మనం ఈ రోజు ఇంత ధైర్యంగా స్వేచ్ఛగా తిరుగుతున్నామంటే దేశ సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్కచేయుకుండా విధులను నిర్వహిస్తున్న సైనికుల వల్లనేనని మనం వారి వల్లే ప్రశాంతంగా ఉన్నామని అటువంటి సైనికులకు వారి కుటుంబ సభ్యులకు ఎంత సేవ చేసినా తక్కువే అన్నారు తమవంతుగా సైనికులు వారి కుటుంబాలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో 365 రోజులు వారికి వారి కుటుంబ సభ్యులకు అన్నీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు సంబందించిన ఉచిత ఓపి వెద్యసేవలు రక్త పరీక్షలుకు సంబంధించిన వాటిలో 50 శాతం రాయితో ఇస్తామని సన్ షైన్ హుస్పిటల్ సీఈఓ డాక్టర్ టి సురేశ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా కరీంనగర్ రిటైర్డ్ ఆర్మీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రెసిడెంట్ బి. మోహన్ జనరల్ సెక్రటరీ టి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశరక్షణ లో సైనికుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ప్రపంచ సైనిక బలగాలతో పోలిస్తే భారత సైనిక బలగాలు ఎంతో శక్తి వంతమైనవని ప్రపంచాన్ని శాసించే విధంగా సైనికులు తమ విధులను నిర్వహిస్తున్నారని అటువంటి సైనికులను వారి కుటుంబ సభ్యులు ఉచిత వైద్య సేవలు అందించడానికి ముందుకొచ్చిన సన్ షైన్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ టి . సురేశ్ కుమార్ వారి వైద్య బృందానికి అసోషియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంతో సన్న్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ టి. సురేశ్ కుమార్ ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బి. మోహన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి సిహెచ్. సంపత్ రావు సలహా దారులు కె. రాజిరెడ్డి ఎ. తిరుపతి టి. మునీందర్ వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు

నెక్కొండ, మే 17, ప్రభాతవార్త

స్వార్ధప్రయోజనాల కోసం పార్టీని వీడకుండా దీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిలుగా పాల్గొనగా పీసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ అమీర్అలీఖాన్, మేడి రవిచంద్ర, డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు అని ఎమ్మెల్యే దొంతి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అమీర్అలీఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా, ఏకతాటిపై ఉందని అన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

అదనపు కలెక్టర్ బిఎస్ లతా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆయిల్ ఫామ్ సాగుతూ రైతుల పథక లాభాలు సాధించవచ్చునాని అదన కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారుఅడిషనల్ కలెక్టర్ ఆయిల్ పామ్ సాగు పై మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఉద్యాన అధికారులతో, లోహియా కంపెనీ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఈ సంవత్సరం 3750 ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించారు. ప్రతి క్లస్టర్ ఏఈఓ 50 ఎకరాలకు ఆయిల్ పామ్ మొక్కల డీ డి లు రైతుల వద్దనుండి తీసి ఒక వారం రోజుల్లోగా లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. డి ఏ ఓ మాట్లాడుతూ వరి సాగుకంటే తక్కువ నీటి అవసరం ఈ పంటకు ఉంటుంది మరియు కోతుల బెడద లేకుండా అధిక ఆదాయాన్నిస్తుంది. కావున ఎక్కువమంది రైతులను గుర్తించాలని సూచించారు. డిహెచ్ఎస్ఓ మాట్లాడుతూ మొక్కల డి డి చెల్లించి డ్రిప్ డి డి తర్వాత చెల్లించినా ఈ వానా కాలంలో మొక్కలు ఇవ్వబడునని కావున ఆసక్తి గల రైతులందరితో తోటలు నాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలోఅడిషనల్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యామ్ ప్రసాద్, ఏ డీ ఏ లు, లోహి యా కంపెనీ మేనేజర్ విజయ్ భరత్, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లోహియా క్షేత్ర సిబ్బంది, డ్రిప్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రంను సద్వినియోగంచేసుకోవాలి

### - సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

జనగామ టౌన్, మే 17 ప్రభాతవార్త :

జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రంను ప్రజలు అందరు ఉపయోగించుకోవాలని జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్ అన్నారు. శనివారం జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ ఆదేశానుసారం శనివారం జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ జనగామ పట్టణంలోని కురుమవాడలో జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రమును ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ మాట్లాడుతూ జనహిత కౌండిన్య మధ్యవర్తిత్వ కేంద్రమును ఇక్కడి ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రతీచిన్న సమస్యకి పోలీస్‌స్టేషన్, కోర్టు పరిష్కారం మార్గం కాదని, మీ సమస్యలు మీ ప్రేరణతో మీ నిర్ణయంతో మీరే పరిష్కరించుకోవచ్చునని, అలా పరిష్కరించుకోవడానికే ఈ మధ్యవర్తిత్వ కేంద్రం మీకు చాలా సహాయపడుతుందన్నారు.

## ట్రాఫిక్ క్రమబద్దీకరణ చేపట్టిన జిల్లా బాస్‌లు

కాళేశ్వరం, మే 17, ప్రభాతవార్త:



స్తరస్వతి పుష్కరాల నేపథ్యంలో మూడో రోజున కాళేశ్వరానికి భక్తుల రద్దీ తీవ్రంగా పెరిగింది. వీకెండ్స్ కావడంతో వాహనాల్లో భారీగా భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. దీంతో మహదేవపూర్, కాళేశ్వరం రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలను క్రమబద్ధీకరించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు బైకుపై తిరుగుతూ వాహనాలను పంపించే పనిలో నిమగ్నం అయ్యారు శనివారం వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరు కుంటున్నాయి. శుక్రవారం అర్థరాత్రి ఈదురు గాలులు రావడంతో పుష్కర ఘాట్ తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతులను పునరుద్దరించే పనిలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు నిమగ్నం అయ్యారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులు తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించారు. అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలుల కారణంగా టెంట్లు నేలకూలిపోగా వాటిని సవరించే పనులను అర్ధరాత్రి నుండి ప్రతక్ష ్యంగా కలెక్టర్, ఎస్పీలు హాజరయ్యారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయన్న సమాచారం అందుకున్న జిల్లా ఉన్నతాధికారులు ఇద్దరు తమ కాన్వాయిలను పక్కన పెట్టి బైకుపై తిరుగుతూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టించారు. శని, ఆది వారాల్లో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంటుందని అంచనా వేసి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

# బహుజన రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

బహుజన రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు అన్నారు. నర్సంపేట కేంద్రంలో తనుగుల రామచంద్రు ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభ కరపత్రం రిలీజ్ చేశారు. జూన్ 7, 2025రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్లో ఆవిర్భావ సభ జయప్రదం చేయాలని శనివారం నర్సంపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద కరపత్రం రిలీజ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జన్ను సాంబయ్య, బిఆర్పి కన్వీనర్, బుర్రి సాగర్ జీరో సెవెన్, శ్రీకాంత్, కన్వీనర్ సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గొప్ప శుభవార్త ఇన్నాళ్లు బానిసలుగా ఉన్న బహుజనులకు అండగా, బలంగా ఉన్న



బానిస సంకెళ్ళను తెంచడానికి తెలంగాణ రాష్ట్రంలో నూతన రాజకీయ పార్టీగా బహుజన రాజ్యాధికార పార్టీని ఆవిర్భవిస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. మనందరికి బలంగా ఆర్థికంగా సామాజికంగా విద్య వైద్య భూమి ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు అణిచివేయడం జరిగిందన్నారు. బహుజన రాజ్యాధికార పార్టీ రాజ్యాధికారమే లక్ష్యంగా యుద్ధానికి సిద్ధమయ్యే సాగుదాం ఎవరి వాటా వారికి దక్కేలా అలుపెరుగని పోరాటం చేస్తూ ముందుకు సాగుదామని తెలియజేస్తూ జూన్ 7న జరిగే ఆవిర్భావ సభను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అగ్రకులంలో పేదలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఉద్యమకారుడు కొర్ర గవర్ సింగ్, పేసరి రజిత బాణాల, శాయిదా రాష్ట్ర కో కన్వీనర్ కోట కవిత, తనుగుల స్వప్న, అంజి, మాదాసి రాధా, సంపూర్ణ, వనమ్మ, స్రవంతి, భవ్యశ్రీ, హన్నక్క, మారెపల్లి శ్రీలత, నరసయ్య, మచ్చిక విజయ తదితరులు పాల్గొన్నారు.

# రుణాలను సకాలంలో చెల్లించాలి

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

స్వయం సహాయక గ్రూప్‌లో ఉన్న మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలని యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బాలాజీ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్ సభ్యులు తమ అవసరాల కోసం తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి తోడ్పడాలని ఎలాంటి డిఫాల్టు లేకుండా రుణాలు చెల్లించిన గ్రూపులకు తిరిగి వారి కోరినంత రుణాన్ని మంజూరి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌పి వహిద, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# రక్తపోటు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, మే 17, ప్రభాతవార్త

రక్తపోటు రాకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల ప్రదేశిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా వైద్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు రక్తపోటు రాకుండా ఉప్పు కారం తక్కువ తీసుకోవాలన్నారు. వ్యాయామం చేయాలన్నారు. మెడిటేషన్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. 30 సంవత్సరాలు పైబడిన వారు బీపీ షుగర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్టాఫ్ నర్సు జ్యోతి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు సరస్వతి, సరిత, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాలను తగ్గించి సేంద్రీయం వైపు అడుగులు వేయండి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త




వ్యవసాయ పంటలపై రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ పద్ధతుల వైపు అడుగులు వేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రైతులకు సూచించారు. శనివారం మండలంలోని గురిజాల గ్రామ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రస్తుత పరిస్థితులను బట్టి వ్యవసాయంలో పద్ధతులు మార్చుకుంటే బాగుంటుందని అన్నారు. విపరీతమైన ఎరువులు, పురుగుమందులు, రసాయనాల వలన ప్రకృతి దెబ్బతినడమే కాకుండా రైతులకు అధిక పెట్టుబడి అవుతుందని అదేవిధంగా చీడపీడలు ఇట్టి రసాయనాలను తట్టుకొని పంటలను నాశనం చేస్తున్నాయని తద్వారా రైతులకు కనీస దిగుబడి రాక పెట్టుబడి రావడం లేదన్నారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం భూములకు మంచిది కాదన్నారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు సేంద్రీయ పద్ధతులను అనుసరించి మేలు రకమైన పంటలను పండిస్తే తక్కువ పెట్టుబడి అవుతుందని రైతులు కూడా లాభాల వైపు ప్రయాణిస్తారని అన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపై దృష్టి పెట్టాలన్నారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. జేడీఏ అనురాధ, శాస్త్రవేత్తలు, స్థానిక ఏడీఏ రాంరెడ్డి, ఎంపిడివో శ్రీనివాసరావు, ఏఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏసీపీని కలిసిన ఎన్‌హెచ్‌ఆర్‌సి కమిటీ సభ్యులు

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

నర్సంపేటకు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ కమిషనరల్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) రవీందర్‌రెడ్డిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్(ఎన్జీవో) కమిటీ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా యువత విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి మత్తుకు బానిసలు అవుతు ఎక్కడపడితే అక్కడ ఘర్షణలకు పాల్పడుతూ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి అరికట్టడంలో మీ పోలీసులు అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా గుట్కా, తంబాకు లాంటివి నియోజకవర్గం ఇష్టానుసారంగా వ్యవహరించే భూదందాదారులకు రౌడీ షీటర్ల పట్ల కూడా దృష్టి సారించాలని అన్నారు. దానికి ఏసీపీ రవీందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరి చెన్నూరి రవి, జిల్లా సెక్రటరిలో మద్దెల శ్యామ్‌కుమార్, గాదగోని బిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరి బండి విజయ, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజలక్ష్మి, నర్సంపేట మండల సెక్రటరి మారపాక రమేష్, కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ కర్రి శివాజీలతో పాటు సభ్యులు పాల్గొన్నారు.



# అవియుక్తరెడ్డికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ యువనాయకులు

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు అవియుక్తరెడ్డికి శనివారం హైదరాబాద్ శంశాబాద్ ఏయిర్‌పోర్టులో నర్సంపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఘన స్వాగతం పలికారు. అమెరికాలో చదువుకుంటున్న అవియుక్తరెడ్డి సెలవులపై శనివారం స్వదేశానికి చేరుకోగా కాంగ్రెస్ జిల్లా నాయకులు పడిదెల నవీన్‌కుమార్, విజేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పలువురు యువనాయకులు శనివారం ఉదయమే శంశాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకొని అవియుక్తరెడ్డికి ఘనస్వాగతం పలికి శాలువాలు పూలమాలలతో సన్మానించి ఆయనను హన్మకొండకు తీసుకొచ్చారు.

# గిరిజన ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**-రాష్ట్ర గిరిజన ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్, మే17, ప్రభాతవార్త:



గిరిజన ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులను ఈ నెల 29,30,31తేదీల్లో ఖమ్మం జిల్లా కిన్నెరసానిలో నిర్వహిస్తున్నామని గిరిజన ఆదివాసిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్‌లోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో ఆదివాసి గిరిజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిల్లో ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ కార్యదర్శి హరినాయక్, గుగ్గిళ్ళ పీరయ్య, పిల్లి సుధాకర్, ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, లింగాల వీరభద్రంగౌడ్, రాజేందర్‌గౌడ్, లకావత్ పద్మ, చెన్నూరి విజయలక్ష్మి, భూక్య విజయ, తేజావత్ శంకర్, గాడిపెల్లి వెంకన్న, కొత్త యుగందర్‌రెడ్డి, నరేష్, బోడ లక్ష్మణ్, సంపంగి రాంచంద్రు, బోడ రాము తదితరులు పాల్గొన్నారు.

# గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-జిఎంపిఎస్ జిల్లా**

**కార్యదర్శి పరికి మధుకర్**

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలని, గొర్రెలు, మేకలు పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో గొర్రెలు, మేకలు పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ భాగంగా అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల నగదు బదిలీ



చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు గొర్రెల పంపిణీపై ఎలాంటి కార్యాచరణ చేయడం లేదని మండిపడ్డారు. గొర్రెల కాపరుల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. గొర్రెలకు, మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవ, కురుమలను మోసం చేసినట్లే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఏ ఒక్క హామీ అమలు చేయకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు. గొర్రెల కోసం కట్టిన డిడిలను సంవత్సరం కాలం పాటు ఉంచుకొని వాపస్ ఇచ్చారని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలో భాగంగా రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను, సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన. పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కుక్కల సతీష్, జక్క రవి, కుక్కల రాజు, నాంపారి కుమార స్వామి, జన్ను రమేష్, కావటి నరసింహారావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

# సీజనల్ వ్యాధులు డెంగ్యూ ప్రబలకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు చేపట్టాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాబోయే వానాకాలం లో మన జిల్లాలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ (సీజనల్ వ్యాధులు) ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని సన్నద్ధం ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం కలెక్టరేట్ లో రాబోయే వర్షాకాలం సీజన్ సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై పి పి టి ద్వారా అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరుగకుండ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో మీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించాలని , అక్కడ నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్నా ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టి రాకుండా చూసుకోవడం ఉత్తమము అని కలెక్టర్ తెలిపారు. ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేయాలని, అనంతరం అక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని, ప్రతి మంగళ/ శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మత్తుకు గ్రామీణ ఉపాధి హామీ నిధులు వినియోగించుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి వారం నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించాలని, నీరు అధికంగా నిలువ ఉన్న ప్రాంతాల్లో కీటక నాశన/ యాంటీ లార్వా స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న డ్రైయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో , పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలచే అవసరమైన మేర ఆయిల్ బాల్ తయారుచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అక్కడ అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు గ్రామాలను సందర్శించాలని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత , దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సభలలో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని అన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని, వైద్య సేవలు మరియు అనుమానితులనుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం కింద నిల్వ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.గ్రామాల్లో పట్టణాల్లో ఫాగింగ్ యంత్రాల పనితీరును పరిశీలించి వాటిని బాగు చేసి రెగ్యులర్ ఫాగింగ్ నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత, జిల్లా పంచాయతీ అధికారి శరీఫుద్దీన్, ఎం.పీ.వో.లు, పంచాయతీ సెక్రటరీ లు సంబంధిత వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చిగురవెంకన్న

ముస్తాబాద్, ప్రభాతవార్త



ముస్తాబాద్ మండల కేంద్రము చెందిన చిగురు వెంకన్న ను. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య చేతులు మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. గత కొంతకాలంగా బీసీ హక్కుల కోసం పనిచేస్తున్నందున వారి సేవలను గుర్తించి ఈ నియమకాన్ని చేయడం జరిగింది. నియమకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ , బీసీ యువజన సంఘం జిల్లపల్లి అంజి , జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

# తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో అకాల వర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు.శనివారం సిపిఐ కార్మిక భవన్ సుభాష్ నగర్ లో నిర్వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ జిల్లాలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నీ ప్రభుత్వము కొనుగోలు చేయడానికి ప్రయత్నించడాన్ని సిపిఐ ఆహ్వానిస్తుంది అన్నారు. రైతాంగం ఆరుగాలం పండించి పంట కొనుగోలు కేంద్రాలలో తీసుకు వచ్చిన తర్వాత లారీల కొరత మూలంగా ఆలస్యం జరుగుతుందన్నారు. అమ్ముకున్న రైతులకు ఈ సీజన్లో ఎరువులు విత్తనాలు క్రిమిసంహారక మందులు కొనుగోలుకు అమ్ముకున్న ధాన్యం డబ్బులపైనే ఆశ పెట్టుకున్నారు అన్నారు. మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయగా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం తక్కువ ధరకు మధ్య దళారీలు రైతుల దగ్గర కొనుగోలు చేయడం మూలంగా లక్షలాది రూపాయల నష్టం రైతాంగానికి వాటిలిందన్నారు. కల్లాలలో రోడ్లమీద కొనుగోలు కేంద్రాలలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా రోడ్లపైనే ఉన్నది నిన్న కురిసిన భారీ వర్షానికి పంట పూర్తిగా నానిపోయి రైతాంగం బెంగ పడే విధంగా ఉన్నదన్నారు. నానిన మొత్తం ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలన్నారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. వర్షాలకు నష్టపోయిన ఇతర పంటలకు ఈ సీజన్లకు ఉపయోగపడే విధంగా ఎరువులు క్రిమిసంహారక మందులు నష్టపోయిన రైతులకు 100 శాతం సబ్సిడీ అందించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి మంద సుదర్శన్ మీసం లక్ష్మణ్, సోమ నాగరాజులు పాల్గొన్నారు

# కూలీలు సహకరిస్తే పనులు సజావుగా సాగుతాయి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల నిర్వహణలో భాగంగా ఎలాంటి అవకతవకలు లేకుండా ఉపాధి పనులు నిర్వహించడం జరుగుతుందని మండలంలో ఉపాధి పనులు చేస్తున్న చోట కూలీలు అన్నారు, సీనియర్ మెట్లు వారి సహాయకులు కూడా పనులు చేస్తున్నట్టు మండలంలోని వీర్నపల్లి గండి మైసమ్మ వద్ద శనివారం రోజు జరుగుతున్నా పనుల వద్ద కూలీలు తెలియజేశారు కూలి డబ్బులు 15 రోజుల క్రితం 5 రోజుల డబ్బులు మినహా ఇంతవరకు అకౌంట్లలో డబ్బులు పడలేదని అన్నారు ఉదయం తొందరాగా పనులకు హాజరై ఎండ తీవ్రతారం కాకా ముందే పని ముగిస్తున్నట్టు మెట్లు కూడా కూలీలతో పాటు సరైన కొలతలతో పని చేస్తున్నారని తెలిపారు,

# బిజెపి ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర సమావేశం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం శనివారం జరిగింది.ఈ సమావేశానికి అతిథిగా హిందూ ఏక్తాయాత్ర మండల ఇంచార్జ్ గుజ్జ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర కి హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.హిందువులపై, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని, హిందువుల ఐక్యతను చాటి చెప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, హిందూ ఏక్తా యాత్ర మండల కన్వీనర్ మామిడి హరీష్, మాజీ అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ, మండల నాయకులు తిప్పారపు శ్రవణ్, గుంటి మహేష్,వజ్జపల్లి శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, దూది సుధీర్, చక్రాల కార్తీక్, గుంటి వేణు, సుధగోని శ్రీకాంత్, మంత్రి అరుణ్, పినికాసి అనిల్ పాల్గొన్నారు.



# ఈ నెల 22న హిందు ఎక్తా యాత్ర

## బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 22న హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ అధ్యక్షతన హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మరియు సిరిసిల్ల పట్టణ ప్రబారి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు భాస్కర్ ,జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్ ,రాజా సింగ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వైశాలి ,మరియు కర్ని హరీష బిజెపి సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రా ఇన్చార్జులు ,మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమిలో ఇల్లు నిర్మించారాదు

## ఫారెస్ట్ బిట్ అధికారి కిరణ్

వీర్నపల్లి ప్రభాత వార్త

:మండలంలోని బాబాయి చెరువు తండా గ్రామనికి చెందిన బానోత్ సంతోష్ నాయక్ కట్టుకుంటున్న ఇంటిని శనివారం రోజు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమిలో ఇల్లు కట్టకూడదని ఫారెస్ట్ అధికారులు కడుతున్న ఇంటిని పూర్తిగా కూల్చడం జరిగిందని మనస్థాపానికి గురై గడ్డిమందు సేవించడని గ్రామస్తులు తెలియజేశారు కాగా బానోత్ సంతోష్ జిల్లా ఏరియా అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు ఫారెస్ట్ అధికారులు మహిళలు అని చూడకుండా దుర్భషాలు మాట్లాడుతూ ఇంటిని కూల్చారాని తమ ఇంటిని కూల్చిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సంతోష్ భార్య కోరారు

# శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### -- గూడూరులో అంగరంగ వైభవంగా ఊరేగింపు

కమలాపూర్, ప్రభాత వార్త:

గూడూరు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు మొదటి రోజు



ప్రారంభమయ్యాయి. శనివారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ దాత పాక బుచ్చక్క - ఓదెలు, వారి కుటుంబ సభ్యుల నివాసం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. గ్రామ ప్రజలు మంగళహారతులు, టెంకాయలతో స్వామివారిని స్వాగతం పలికి దర్శించుకున్నారు. భజన, కోలాటం చేస్తూ భక్తి సంకీర్తనలు ఆలపిస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న అనంతరం విగ్రహాలకు జలాధివాసం కార్యక్రమం నిర్వహించారు. శనివారం గౌరీ గణపతి పూజ, స్వస్థ పుణ్యాహవాచనము, యాగశాల ప్రవేశం, ఆవాదిక వంటపారధన, అగ్ని ప్రతిష్ట, హిఘ్నాది హోమ కార్యక్రమాలు ప్రతిష్టాచార్యులు వీరశైవ ఆగమ పండితులు, పురోహిత రత్న భిరుదాంకితులు మఠం విజయ్ కుమార్ స్వామి, గిరిమఠం సంపత్ కుమార్ స్వామి, పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్ లచే చేపట్టారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అకాల వర్షాల వల్ల తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### -- తెలంగాణ రైతాంగ సమితి సెక్రటరి

వీణవంక, ప్రభాత వార్త:

హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొత్తూరి ఇంద్ర సేనా డిమాండ్ చేశాడు. శనివారం ఆయన పత్రిక విలేకరులకు పంపిన నోట్ లో రబీ సీజన్ లో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించగా ప్రభుత్వం పేరుకు మాత్రమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసి తాలు, తేమ తదితర కారణాలతో కొర్రి పెట్టి వరి పంట కొనడం లేదని, మరో వైపు పంట చివరి దశలో చివరి ఆయకట్టుకు నీరు రాక వేసిన పంటలు ఎండిపోయి, మిగిలిన పంటలను కొనుగోలు కేంద్రాలకు తరలించగా, ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడంతో అకాల వర్షాల కు ధాన్యం తడిసి నష్టాల



పాలయ్యారన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కనీస మద్దతు ధర కు కాకుండా దళారులు అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఇంద్ర సేనా డిమాండ్ చేశారు.

# వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దు

### -- భూసారం కాపాడుకోవడంపై రైతులకు అవగాహన

### -- బిసిఐ క్షేత్ర సహాయకులు అనిల్

కమలాపూర్, ప్రభాత వార్త:

వరి కొయ్యలకు నిప్పు పెట్టకుండా కలియదున్నాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ (బిసిఐ) నవక్రాంతి ఎఫ్పీసీఎల్ క్షేత్ర సహాయకులు కంచం అనిల్ రైతులకు సూచించారు. శనివారం కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామంలో రైతులకు డబ్ల్యూడబ్ల్యూఎఫ్ (బిసిఐ) నవక్రాంతి ఎఫ్పీసీఎల్ క్షేత్ర సహాయకులు కంచం అనిల్ అవగాహన నిర్వహించారు. పంట చేతికి వచ్చిన తర్వాత రైతులు మరో పంట సాగు పనుల్లో మునిగిపోతున్నారని, భవిష్యత్తు నష్టాలను పట్టించుకోకుండా వరి పంట పూర్తయ్యాక గ్రాసాన్ని పశువులు ఉన్న రైతులు మాత్రమే నిలువ చేసుకుంటుండగా, మిగతా రైతులు పొలంలోనే కాల్చేస్తున్నారని అన్నారు. ఇంకా మొక్కజొన్న రైతులు పూర్తిగా పంట పొలంలోనే దహనం చేస్తున్నారని, వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల పంట దిగుబడి తగ్గిపోతుందని, వాతావరణం కాలుష్యం పెరుగు తుందని, భూసారం కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నత్రజని, ఫాస్పరస్ వంటి పోషక పదార్థాలు కూడా నష్టపోతాయని, రైతులు పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బనం పెరుగుతుందని, నేలకు పోషకాలు అందుతాయని, దుక్కి దున్నే సమయంలో సూపర్ ఫాస్పేట్ చల్లితే పంట అవశేషాలు మురిగి పోషకాలుగా రూపాంతరం చెందుతాయని అన్నారు. వ్యవసాయ వ్యర్థాలను తిరిగి నేలకు చేర్చడం ఉత్తమమైన పద్ధతని, ఈ విషయంలో రైతులు జాగ్రత్త వహించాలని అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగిడిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి

### -- తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలను అందుబాటులో ఉంచాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ రాము అన్నారు. శనివారం జమ్మికుంటలో విలేకరులతో మాట్లాడుతూ ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన సూచనలను ఆసరాగా చేసుకుని రాష్ట్రంలో నకిలీ కంపెనీలు డబ్బు సంపాదన ధ్యేయంగా కల్తీ విత్తనాలు తయారు చేస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. కల్తీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వికారాబాద్ జిల్లా కొండగల్ మండలం అంగడి రాయచూర్ లో శుక్రవారం సుమారు 40 లక్షల విలువైన 20 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయశాఖ, పోలీస్, టాస్క్ ఫోర్స్, అధికారులు దాడులు నిర్వహించాలని, రైతులకు నష్టం కలిగించే నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రయ విక్రయాలు చేసే వ్యాపారుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లాల వారీగా వానకాలం సాగు విస్తీర్ణానికి రైతులకు సరిపడ నాణ్యమైన పత్తి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉంచాలని ప్రభుత్వానికి తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు.

# వైభవంగా హనుమాన్ శోభ యాత్ర

వీణవంక, ప్రభాత వార్త:

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం వీణవంక మండలం



కోర్కల్ గ్రామంలో హనుమాన్ శోభ యాత్ర వైభవంగా జరిగింది. హనుమాన్ భక్తులు హన్మంతుడి, శ్రీరాముడి చిత్రపటాలను ట్రాక్టర్ పై అమర్చి గ్రామ పుర వీధుల గుండా శోభ యాత్ర నిర్వహించగా గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారులతో పాటు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# బాల ఆంజనేయ స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో పాదయాత్ర

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

పహాల్గం దాడిలో మృతి చెందిన భారత పౌరుల, సైనికుల ఆత్మ శాంతించాలని బాలాంజనేయ స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. జమ్మికుంట పట్టణానికి చెందిన బాలాంజనేయ స్వామి భక్తి మండలి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం నుండి అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వరకు ఆంజనేయస్వామి మాలాధారణ వేసుకున్న స్వాములు పహాల్గం దాడిలో మృతి చెందిన భారత పౌరుల ఆత్మ శాంతి కొరకు పాదయాత్ర నిర్వహించారు. ఉదయం పట్టణంలోని గాంధీ చౌరస్తా మీదుగా ఇల్లందకుంట మండల కేంద్రానికి సుమారు 6 కిలోమీటర్లు హనుమాన్ భక్తులు పాదయాత్ర చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత పౌరులను అన్యాయంగా చంపిన ముష్కరులను ఆ భగవంతుడు శిక్షించాలని, అలాగే ఎలాంటి తప్పు చేయకుండా వారి చేతిలో మృతి చెందిన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## శిశుమందిర్ లో సీబీఎస్ఈ అమలు భేష్

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు. శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశుమందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచిందన్నారు. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను," అని తెలిపారు. సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ (బిల్డర్), ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమోళి పాల్గొన్నారు.



## ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి సన్నాహాలు : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

మానకొండూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడుతగా మండలానికో గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వగా, ఆయా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పైలట్ గ్రామాలుగా మానకొండూర్ మండలం లో ముంజంపల్లి,



శంకరపట్నం మండలంలో ఇప్పలపల్లి, తిమ్మాపూర్ మండలంలో కొత్తపల్లి, గన్నేరువరం మండలంలో గుండ్లపల్లి, బెజ్జంకి మండలంలో వీరాపూర్, ఇల్లంతకుంట మండలంలో సిరికొండ గ్రామాలు ఎంపికైనట్టు ఆయన వివరించారు. కాగా, పైలట్ గ్రామం మినహా మిగితా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు వేగవంతం చేశామని, త్వరలోనే తేదీ ఖరారు చేసి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

## ముదిమాణిక్యం భూసమస్యపై ఆర్డీవో విచారణ

### తహసీల్దార్ పై తప్పుడు ఆరోపణలు అంటూ ధ్వజం

### బాధితుల భూరికార్డుల ఆనవాలు కార్యాలయంలో లేవు

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన బోయిని దేవేంద్ర, కొమురయ్య, గణేష్ లు తమ భూసమస్యపై కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా శనివారం రోజున విచారణ నిమిత్తం కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ తహసీల్దార్ కార్యాలయం చిగురుమామిడి కి వచ్చారు. గత పదిహేను సంవత్సరాలకు సంబందించిన ముదిమాణిక్యం గ్రామ భూరికార్డులు పరిశీలించిన అనంతరం ఈ సమస్యకు సంబందించిన బాధితులు, గ్రామస్తులతో ఆర్డీవో భేటీ అయ్యారు. 215 సర్వే నెంబర్ 0.28 గుంటలకు సంబంధించిన అసైన్డ్ భూమి వివరాలు, రికార్డులు తహసీల్దార్ కార్యాలయంలో లేవని, పట్టా ఎలా వచ్చిందనే రికార్డులు సైతం బాధితులు కూడా చూపించలేకపోయారని, సమీప రైతులు 215 సర్వే నెంబర్ లో 0.28గుంటలు వారికి ఎలా పట్టా అయిందని, ఇది వరకే భూమి కలిగి ఉన్న వారు ఏ విధంగా పేదవారు అవుతారో తెలపాలని, ఏ అర్హతతో భూపంపిణి చేశారో విచారణ చేయాలని, గ్రామం లోని ఏ పేదవారికి ఇవ్వని ప్రభుత్వ భూమిని వీరికి ఏ విధంగా ఇచ్చారో తెలిపాలని వచ్చిన ఫిర్యాదు ఆధారంగా మాత్రమే విచారణ చేసిన తహసీల్దార్ రమేష్ పై ఆధారం లేని ఆరోపణలు చేయడం సరికాదని, ఐదు లక్షలు అనే నిరాదారమైన ఆరోపణలో కూడా వాస్తవం లేదనే విషయాన్ని తాము గ్రహించామని ఇట్టి నివేదికను కలెక్టర్ గారికి రిపోర్ట్ చేస్తానని ఆర్డీవో మహేశ్వర్ విలేకరుల సమావేశం లో తెలిపారు. మొదట వీరికి పేదల భూపంపిణి కింద ఇచ్చిన భూమి అనర్హులని తేలడంతో అప్పటి రెవిన్యూ అధికారులు భూపంపిణీ పట్టా నిలిపివేసి సదరు వీఆర్వో ను అనర్హులను, అర్హులుగా ఎందుకు సిఫార్స్ చేశారో అని మందలించినట్టు తెలిసిందన్నారు. తరువాత భూరికార్డుల్లో వీరికి పట్టా ఎలా వచ్చిందనే ఆధారాలు, అసైన్మెంట్ రిజిస్టర్, ఇన్వార్డ్ రిజిస్టర్లో, నోట్ ఫైల్ కూడా ఇప్పటికి లేకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందని ఆర్డివో అంటున్నారు.



## హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలి

### -- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలారెడ్డి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హిందూ ఏక్తాయాత్రను హిందువులంతా విజయవంతం చేయాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. హిందువులంతా ఏకమై కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రకు తరలి రావాలని అన్నారు. హిందువులంతా సంఘటితం అయి హిందువుల శక్తి చాటాలని అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఈనెల 20వ తేదీన తిరంగా యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, రైతులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు తరలి రావాలని, దేశభక్తి చాటే గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు టి. రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణు, గంగిశెట్టి రాజు, అంకతి వాసు, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్, సారయ్య, శశిధర్, వెంకటేష్, భాస్కర్, ఓడ్నాల విజయ్, ఓడ్నాల చంద్రిక, వెంకటేష్, ఆవుల సదయ్య, తాళ్లపల్లి దేవేంద్ర, కెక్కర్ల రేణుక, వినయ్, రజిత, యాల లీల, అపర్ణ, కొండాల్ రెడ్డి, చెత్తర్ సింగ్, వెంకటేశ్వర్లు, రాజేష్ కన్నా, సందీప్, క్యాశ వెంకటేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతిరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సిరికొండ తిరుపతిరావు కుటుంబాన్ని శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. కుమారుడు అఖిల్ రావు మరణాన్ని తట్టుకోలేక తండ్రి తిరుపతిరావు తనువు చాలించడం దిగ్భ్రాంతికరమన్నారు. సుమారు రెండు మాసాల వ్యవధిలోనే తండ్రి కొడుకులిద్దరూ మరణించడం అత్యంత విషాదకరమని యన పేర్కొన్నారు. కొడుకును, భర్తను కోల్పోయిన శ్యామలను ఎమ్మెల్యే ఓదార్చారు. శ్యామల కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీ నారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ మన్నెంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు తూముల శ్రీనివాస్, పార్టీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పొట్ట శ్రీనివాస్ యాదవ్, బుర్ర కనుకయ్యగౌడ్ గ్రామ ఉపాధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, నాయకులు మేడి అంజయ్య, తాళ్లపల్లి కొమురయ్య, శానగొండ నర్సింహస్వామి ఉన్నారు

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే భరోసా...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన సిరికొండ తిరుపతిరావు ఇటీవల ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబాన్ని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం పరామర్శించారు. తిరుపతిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రెండు నెలల వ్యవధిలో కుటుంబంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం పేర్కొన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రభుత్వం బ్యాన్ చేయాలని వాటివల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రసమయి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, బుడిగే పర్శరాములు, బీనపల్లి రాజయ్య, ఎడ్ల బుచ్చిరెడ్డి, కొలిపాక రాజమోళి, గుంటి కిష్టయ్య, గుర్రం జగదీష్, బూడిద కిషోర్, బొజ్జ శ్రీనివాస్, కామెర సంపత్, గుంటి రాములు, దరిపల్లి వేణుమార్, సుదగోని సదయ్య గౌడ్, గీకురు రమేశ్, కామెర నిరంజన్, కొలిపాక రాజయ్య, కొలిపాక శ్యాం ప్రసాద్, బుర్ర శ్రీనివాస్, బూడిద రంజిత్, బీనపల్లి అజయ్, తునికి రాకేష్ తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ వార్త

## ఆలయదాతకు.. ఘన సన్మానం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంనకు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన చేతన్ అనే చిన్న వ్యాపారి పట్టణంలో హరేకృష్ణ ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు నిర్వహిస్తున్న వ్యాపారి 50వేల రూపాయల ఖర్చుతో ఆలయంలో స్వామి వారి ఆలయ గదులకు దేవుని పూజ సామాగ్రి భద్రపర్చుకునేందుకు, విలువైన వస్తువులు దాచిపెట్టేందుకు తన సొంత ఖర్చులతో కబోర్డు వర్క్ పూర్తి చేసారు. చాలా కాలంగా పట్టణంలోని పలు దేవాలయాలకు చేతన్ వస్తురూపేణ, ధన రూపేణ, అధ్యాత్మిక కార్యక్రమాలకు చేయుతనిస్తున్న వ్యాపారి చేతన్ను శనివారం వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి మల్లయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్రావు, అల్లాడి వేణు, కాంట్రాక్టర్ మల్లయ్యల చేతులమీదుగా వ్యాపారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఈ రోజుల్లో నూతన ఆలయాల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి పూర్తి చేస్తున్నారని, ఆలయాలలో దూప, దీప, నైవేద్యానికి అనేక ప్రాంతాలలో కొన్ని ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, ధార్మిక, అధ్యాత్మిక భావాలు కల్గిన భక్తులు ముందుకు వచ్చి ఆలయాల మనుగడకు చేయుతనివ్వాలని హరికృష్ణమాచార్యులు విజ్ఞప్తి చేసారు.



## జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణను ఘనంగా సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ సిఐగా రెండు రోజుల క్రితం కొత్తగా వచ్చిన రామకృష్ణను శనివారం ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, తాజా మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సిఐ రామకృష్ణకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రథమ కర్తవ్యమని, అన్ని వర్గాల ప్రజలు ఫ్రెండ్లీ పోలీసుకు చేయుతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ప్రజల సహాకారంలేనిదే శాంతి భద్రతల పరిరక్షణ అంత సలభతరం కాదన్నారు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రతి పౌరుడు యూనిఫాంలేని పోలీసేనని, అందరికి హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని సిఐ రామకృష్ణ గుర్తు చేసారు. అందుకు స్పందింస్తూ దేశిని కోటి ప్రజల పక్షాన శాంతి భద్రతల విషయంలో పోలీసు స్టేషన్కు సంపూర్ణ సహాకారం ఉంటుందని కోటి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారెపెల్లి భిక్షపతి, దేశిని సదానందం, ఎలగందూల శ్రీహారి, పిట్టల రమేష్, పొనగంటి సారంగం, కూతాడి రాజయ్య, జి మొగిలి, దిడ్డి రామ్మోహన్, రావికంటి రాజులు సిఐని సన్మానించిన వారిలో ఉన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపి ఈటల రాజేందర్ బేషరతుగా వ్యాఖ్యలను వెనెక్కి తీసుకోవాలి.. అంబాల రాజు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బేషరతుగా వ్యాఖ్యలను వెనెక్కి తీసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబాల రాజు అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్లో వర్షాకాలంలో హైద్రాబాద్ నగరం జలాశయంగా మారుతుందని, దీనికి కారణమైన అక్రమ కట్టడాలపై, నాలాలపై, అక్రమ ఇండ్లు నిర్మాణం చేసుకోవడం వలన చాలా మంది ప్రజలు వర్షాకాలంలో ఆ వరదనీటలో మృత్యువాత పడుతున్నారని హైద్రాబాద్ ప్రజలు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని హైడ్రా సంస్థను ఏర్పాటు చేసి అక్రమంగా నిర్మాణాలు చేసుకున్న ఇండ్లను తొలగించే ప్రక్రియను ప్రారంబించారన్నారు. దాన్ని జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి వస్తున్న పేరును తుంగలో తొక్కేందుకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చూడకుండ ఆయన స్థాయిని తగ్గించే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే ఈటల రాజేందర్ భేషరతుగా సిఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెనెక్కి తీసుకోవాలని రాజు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎగ్గటి సదానందం, ఉప్పుల సాంబశివరెడ్డి, మ్యాకమల్ల అశోక్, కాయిత లింగారెడ్డి, బండి కుమారస్వామి, సదానందం, ల్యాదల వెంకటేష్లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## సైదాపూర్ ఎస్ఐ భార్గవ్ ను సస్పెండ్ చేయాలి

### -- టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామనికి చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్ ను చితకబాదిన సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ ను సస్పెండ్ చేయాలని టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ అమాయక దళితుడిని విపరీతంగా కొట్టడం జరిగిందని అన్నారు. బైక్ పై వెళుతుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తుండగా అప్పుడే మహేందర్ కు ఫోన్ వస్తే మాట్లాడుతుండగా నేను మాట్లాడుతుంటే నీవు ఫోన్ మాట్లాడతావారా అని చెంపలపై విపరీతంగా కొడుతుంటే అక్కడే ఉన్న కానిస్టేబుల్ ఆకాష్ రెడ్డి మా సార్ కు గౌరవం ఇవ్వవా రా అని మా సార్ ముందు ఫోన్ మాట్లాడతావా రా అంటూ లాటితో విపరీతంగా వీపుపై కొట్టాడని అన్నారు. అంతేకాక అసభ్యంగా దూషించాడని అన్నారు. బాధితుడిని మళ్లీ బెదిరించి జైలుకు పంపుతానని, తనదే తప్పని మహేందర్ తో ఒక లేఖ రాయించుకున్నాడని అన్నారు. పోలీసుల చేతిలో గాయపడ్డ మహేందర్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో వారి తల్లిదండ్రులు చేర్పించి చికిత్స అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా బాధితుడి రెండు చెవుల కర్ణభేరీలు పగిలాయని, ఆపరేషన్ అవసరమని డాక్టర్లు చెప్పారని అన్నారు. వారి వద్ద డబ్బు లేకపోవడంతో ఇంటికి వచ్చారని అన్నారు. మహేందర్ గాయపరిచిన ఎస్ఐ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఈ ఘటనపై పోలీస్ ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**గూడూరు, మే 17, ప్రభాతవార్త**

అర్హులైన నిరుపేద కుటుంబాల వారికే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు గజ్జి లింగన్న డిమాండ్ చేసారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో కాంగ్రెస్పార్టీ నాయకుల జోక్యం నిలిపివేయాలన్నారు. ఈమేరకు శనివారం స్థానిక తహసిల్దార్ చంద్రరాజేశ్వర్రావుకు పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తామన్న కాంగ్రెస్ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మాత్రం కాంగ్రెస్ కార్యకర్తల పథకంగా మార్చేసిందన్నారు. గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక చేయకుండా ఇష్టారాజ్యంగా ఇళ్ల కేటాయింపులు చేస్తున్నారని ఆరోపించారు. తొలుత ధరఖాస్తుదారులందరి పేర్లు వెల్లడించి ఎంపికను మాత్రం గుట్టుచప్పుడు కాకుండా చేసి కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్లు ఇప్పించుకుంటున్నారన్నారు. దీనిపై వెంటనే దృష్టి సారించి లబ్దిదారుల ఎంపికను అధికారులకు అప్పగించాలని, ఎలాంటి షరతులు లేకుండా పేదవారందరికి ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు అచ్చన్న, భరత్, శ్రీశైలం, వజ్జన్న, వెంకన్న, నర్సయ్య, బోసు, రజిత, సతీష్, ఆదినారాయణ, యోగి పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

**కేసముద్రం, మే 17, ప్రభాతవార్త**

రైతులు తమ పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మాలతి కోరారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం క్రింద శనివారం కేసముద్రం రైతువేదిక భవనంలో నిర్వహించిన అవగాహన సభలో ఆమె మాట్లాడారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో వివిధ పంటల సాగు చేసే రైతులు మేలైన విత్తనాలు ఎంచుకోవాలన్నారు. వరి పంటలో నేరుగా విత్తనాలు వెదజల్లే పద్ధతి ద్వారా మంచి దిగుబడులు పొందాలన్నారు. రైతులు పురాతన మూస పద్ధతులను విడనాడి నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించి ఖర్చులను తగ్గించి మంచి దిగుబడులు పొందాలని కోరారు. తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని, అవసరమైన మేరకే మందులు పిచికారి చేయాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల ఖరీదు సమయంలో తీసుకున్న రశీదులను భధ్రపరచుకోవాలని సూచించారు. సాగు నీటిని ఆదా చేసుకోవాలని, పంట మార్పిడి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధనసరి పిఎసిఎస్ అధ్యక్షుడు మర్రి రంగారావు, ఎడిఎ శ్రీనివాసరావు, కెవికె శాస్త్రవేత్తలు రాంబాబు, క్రాంతికుమార్, ఎఓ బి వెంకన్న, జిల్లా కిసాన్సెల్ అధ్యక్షుడు తోట వెంకన్న, ఎఇఓలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి సంఘీభావంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**పర్వతగిరి, మే 17, ప్రభాతవార్త**

జాతీయ యూత్ కాంగ్రెస్ ఇన్చార్ట్ కృష్ణ అల్లవారు మరియు జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రంలో రాహుల్ గాంధీని దుర్భంగాలో బీహార్ పోలీసులు అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను కలువకుండా మరియు నిర్భంధల మధ్య తన కార్యక్రమాలు చేసుకోవాలని ఒక నియంతృత పాలన సాధిస్తూ అక్రమ కేసు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న మోడీ మరియు నితీష్ కుమార్లకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీకి సంఘీభావంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి,ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేయాలని మతతత్వ బిజెపి పార్టీకి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని దానికి ఈ కేసులు ఎఫ్ఐఆర్లు స్పష్టమైన సంకేతమని యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రాజేష్, వెంకన్న, పాల్గొన్నారు.

# కృష్ణమూర్తిపై చర్యలు తీసుకోవాలని డిజిపికి ఐఎన్‌టియుసి రాష్ట్ర కమిటీ ఫిర్యాదు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఐఎన్‌టియుసి పేరును అక్రమంగా వినియోగిస్తున్న అంబటి కృష్ణమూర్తిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిజిపికి యూనియన్ రాష్ట్ర కమిటీ తరుపున రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జనక్ ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఆర్‌డి చంద్రశేఖర్ శనివారం ఫిర్యాదు చేశారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డి నాయకత్వంలో అనేక హక్కులు సాధించడం తోపాటు కొన్ని ఏళ్లుగా కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఐఎన్‌టియుసిని అంబటి కృష్ణ అనే వ్యక్తి తాను జాతీయ అధ్యక్షుడినని తప్పుడు ప్రకటనలు చేస్తూ, వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. ఈ అక్రమ కార్యకలాపాలు కార్మిక సమాజంలో గంధరగోళానికి దారితీస్తూ, పబ్లిక్‌ను తప్పుదారి పట్టిస్తున్నాయని తెలిపారు. దశాబ్దాలుగా శ్రామికుల హక్కుల కోసం పోరాడుతున్న ఐఎన్‌టియుసి ప్రతిష్టను ఈ చర్యలతో దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. వెంటనే అంబటి కృష్ణ మూర్తిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకో వాలని, ఆయన ఐఎన్‌టియుసి పేరును, లోగోను, బ్యానర్‌ను మరెంత మాత్రాన ఉపయోగించకుండా నిరోధిం చాలంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, త్యాగరాజన్, ఆదిల్ షరీఫ్, శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్, రాంశెట్టి నరేందర్ తదితరులున్నారు.

# ఎఐవైఎఫ్ జాతీయ మహాసభలలో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి నగరంలో ఈ నెల 15 నుంచి 18 వరకు జరుగుతున్న ఎఐవైఎఫ్ 17!!వ జాతీయ మహాసభల్లో పెద్దపల్లి అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి మానస్ కుమార్, మార్కపురి సూర్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి సర్కారు అమలు చేస్తున్న విభజన రాజకీయాలు, నియంతృత్వ విధానాలు, క్రోనీ కాపిటలిస్టు విధానాలు, కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరిచే ప్రైవేటీకరణ విధానాలతో ఈ దేశ సంపదను అతి కొద్ది మందికి దోచిపెట్టి దేశ యువతను నిరుద్యోగులను చేసే కుట్రలను ఎదుర్కొనే దిశగా ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. నిరుద్యోగానికి వ్యతిరేకంగా, అందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా, ఈ దేశ ప్రజలకు మెరుగైన జీవనం కోసం, దేశాన్ని మతోన్మాదుల నుంచి కాపాడడం కోసం ఎఐవైఎఫ్ జాతీయ మహాసభలు ఈ దేశ యువతకు దిశానిర్దేశాన్ని ఇవ్వనున్నాయన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ జడ్పీటీసీ గంట రాములు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎల్. రమణ సహకారంతో హరిపురం గ్రామస్తులైన ద్యాగేటి హేమలత కు రూపాయలు 17000,గ్యార వేణి రమ్య కు రూపాయలు 12000 , వేల్పుల సరోజనకు 12000 సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి సహకరించిన ఎమ్మెల్సీ ఎల్ రమణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో హరిపురం మాజీ ఉపసర్పంచ్ గ్యారవేని నాగరాజు యాదవ్ వెల్పుల ఐలయ్య,కాసా మహేష్, కంది అనిల్, మద్దెవేని రవి తదిరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**డి ఆర్ డి ఓ అధికారి కాలాందిని**

ప్రభాతవార్త ఎలిగేడు:



వరి ధాన్యం కొను గోలు త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి డిఆర్‌డిఓ అధికారి కాలాందిని అన్నారు ఎలి గేడు మండలం దూళికట్ట ఐకెపి సెంటర్ను సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు వాతావరణ మార్పుల వల్ల వర్షాలు వస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని రైస్ మిల్లులకు త్వరగా పంపించి డాటా ఎంట్రీ చేసి ధాన్యం డబ్బులు వెంటనే పడేలా చర్యలు తీసుకోవాలన్నారు దూళికట్ట ఐకెపి కొనుగోలు కేంద్రంలో చిన్న చిన్న సమస్యలు నా దృష్టికి వచ్చాయని అధికారులతో మాట్లాడి పరిష్కరిం చామన్నారు అడిషనల్ డిఆర్డిఏ ఏపీఎం సుధాకర్ నాతో పాటు స్వశక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని శానగొండ గ్రామపంచాయతీ ఆవరణలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు,నేత్రవైద్య నిపుణులు లయన్ పూదరి దత్తాగౌడ్ సహకారంతో చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు భారీ స్పందన లభించిందని నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ మాట్లాడుతూ 50 సంవత్సరాల పైబడి కంటి మసక తో బాధపడుతున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు కంటిలో పొరలు 30 మందికి ఉన్నాయని నిర్ధారించారు. వారికి ఉచిత రవాణా భోజన వసతులతో కంటి ఆపరేషన్లు చెపిస్తామన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి రాము,ఏఎన్ఎం పర్వీన్, రాజేశ్వరి, అశ్విత కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిబిరానికి రాని వారు వివరాలను నేరుగా నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ,లక్ష్మీ శ్రీ విజన్ కేర్, ఓదెల గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దగ్గర సంప్రదించాలన్నారు. సెల్:70329 75096

# సిబిల్ స్కోర్ నిబంధన తొలగించాలి

గార్ల, మే17 ప్రభాతవార్త:

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసంలో సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. టిజిఎస్ పార్టి ఆద్వర్యంలో శనివారం ఎంపిడిఓకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నిరుద్యోగ యువతి యువకులకు సబ్సిడీపై 4లక్షలు రుణాలు అందించాలని రాజీవ్‌యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. సిబిల్ స్కోర్ ప్రతిపాదికన రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉండటం సరికాదన్నారు. ఈనిబంధన వలన 80శాతంగా ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టి నిరుద్యోగులకు అవకాశాలకు దెబ్బతీసేవిధంగా ఉందన్నారు. రాజీవ్‌యువవికాసం పథకంలో అవినీతికి తావులేకుండా ఉండాలని, రాజకీయాల జోక్యం లేకుండా పారదర్శకంగా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్య ఫూల్‌సింగ్, రున్వాల్, రాజేష్, రమేష్, శ్రీను, తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త



# ప్రపంచ రక్తపోటు నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీ

జూలపల్లి,ప్రభాతవార్త:



ప్రపంచ రక్తపోటు నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రక్తపోటు నివారణ పై అవగాహన నిర్వహించడం జరిగింది.ప్రతి రోజు వ్యాయామం,యోగా అలవాటు చేసుకోవాలి,ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లు,శారీరక శ్రమతో కూడిన జీవనశైలి అలవరుచుకోవాలి.ధూమపానం, మద్యపానం,పొగాకు తో కూడిన పదార్థాలు,చిరుతిళ్ళు,పచ్చళ్ళన తీసుకోకూడదు.30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు రక్తపోటు,మధుమేహ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలి.ఇదివరకే రక్తపోటు,మధుమేహం ఉన్నవారు,నెలకి ఒకసారి క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని వైద్యుని సలహా మేరకు మందులు వేసుకోవాలి.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి, పి హెచ్ సి వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# ప్లకార్డులతో కాంగ్రెస్ నాయకుల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని టి జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ప్లకార్డులతో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం పుష్కరాల వద్ద ఫ్లెక్సీలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫొటో ఏర్పాటు చేయకుండా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ పాటించని దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామ విజయ్, రాచకొండ కోటేశ్వర్లు, మల్లేష్ యాదవ్, తిప్పారపు మధు, నర్సింగ్ దొర, ముచ్చకుర్తి మహేష్, కృష్ణ, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, రౌతు శ్రీకాంత్, టంగుటూరి మహేందర్, అరవింద్ తదితరులున్నారు.

# సింగరేణి అధికారుల సంఘం సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి అధికారుల సంఘం ఆర్జీ 1, శ్రీరాంపూర్ ఏరియాల ప్రతినిధుల అత్యవసర సమావేశం ఆర్జీ 1 ఏరియా ప్రెసిడెంట్ మల్లేశం ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి బిఇసి జనరల్ సెక్రటరీ నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్ హాజరై 2022-23 పిఆర్‌పి చెల్లింపు, సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై ప్రతినిధులతో చర్చించి నిరసన కార్యక్రమాల కార్యాచరణను ప్రకటించి అమలుపై తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో కోల మల్లేష్, విష్ణు, పెరుమాళ్ల శ్రీనివాస్, దామోదర్, కట్ట శ్రీధర్, మధు, వెంకటేష్ తదితరులున్నారు.



# సన్నవడ్లు ప్రభుత్వం కొంటుందా ప్రైవేట్ గా అమ్ముకోవాలా ?

-వన్ పల్లిలో అడవి పందులకు ఆహారంగా సన్నవడ్లు.
- కలెక్టరేట్ ముట్టడి చేసిన సన్నవడ్లు కొనుగోలు చేయరా
- వర్షానికి తడిచి ధాన్యం పూర్తిగా మొలకెత్తింది.
- సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించు కోవడం లేదు.

వీర్నపల్లి, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో గత రెండు నెలలుగా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు జరుపుతున్న కూడా ధాన్యం కేంద్రాలలో ఎండకు ఎండుతూ వర్షానికి తడుస్తూ సన్న వడ్లు ఇంతవరకు కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నాయని మండలంలోని వన్ పల్లి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు కొనుగోలు కేంద్రాల్లో రాత్రి కాపలాదారు లేక అడవి పందులు బెడదాతో వర్షానికి తడిసిన వడ్లను చేతికి రాకుండా చేస్తున్నాయని అన్నారు దీనికి తోడు వన్ పల్లి ఐకేపి సెంటర్ లో ధాన్యం దొంగతనం జరిగిన కూడా సెంటర్ నిర్వాహకులు చర్యలు చేపట్టలేదని రైతులు అన్నారు కలెక్టరేట్ ముట్టడి జరిగిన కూడా తమ ధాన్యం రెండు నెలలుగా కొనుగోలు కేంద్రాల్లోనే ఉందని అన్నారు మండలంలోని శాంతినగర్, వన్ పల్లి, గర్జనపల్లి, వీర్నపల్లి, భూక్యా తండా, బావుసింగ్ నాయక్ తండా గ్రామాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సన్న వడ్లు రెండు నెలలుగా కొనుగోలు కేంద్రాల్లోనే అకాల వర్షాలకు తడిసి



తుకం మడ్డుగా తయారవుతున్నాయని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల సభ్యులు ప్రభుత్వా అధికారులు కూడా తమపై చిన్న చూపు



చూస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, మిల్లర్లు లారీల యజమానులతో మాట్లాడి సన్నవడ్ల కొనుగోలు వేగవంతం చేసి మండలంలోని రైతులను ఆదుకోవాలని అన్నారు లేదంటే జిల్లా కలెక్టరేట్ ముందు ట్రాక్టర్లతో తెచ్చి రోడ్లపై పోసి ధర్నా నిర్వహిస్తామని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఇష్టం ఉంటే సెంటర్ లో ఉంచండి లేదంటే అమ్ముకొండని అంటున్నారని రైతులు తెలిపారు.

## ప్రైవేట్ ఆస్తులలో మున్సిపల్ నిధులతో నిర్మాణం చేయవద్దని

### జిల్లా కలెక్టర్కు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రైవేట్ ఆస్తులలో మున్సిపాలిటీనిధుల తో నిర్మాణాలు చేపట్టడం సరికాదని జిల్లా కలెక్టర్ సత్యప్రసాదుకు 35 వ వార్డుమాజీ కౌన్సిలర్ అనుమల జయ శ్రీ రఘు ఫిర్యాదు చేశారు.జగిత్యాల మున్సిపాలిటీ వారు మున్సిపల్ సాధారణ నిధులతో ప్రైవేట్ ఆస్తి కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కేడీసీసీ) లో గ్రంథాలయం కు సంబంధించిన సిసి ఫ్లోరింగ్ మరియు జిఐ షెడ్ కొరకు భూమి పూజ చేయడం జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులను అత్యవసరంగా ఉండే రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి, వాటర్ సప్లయి, సానిటేషన్ విభాగాలకు వాడాల్సిన నిధులను ప్రైవేట్ ఆస్తులలో వాడటం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వ స్థలంలో పర్మినెంటు స్ట్రక్చర్ నిర్మించినట్లయితే ప్రజలకు, విద్యార్థులకు ఎప్పటికి ఉండి పోతుంది. ఈ బ్యాంకు వారి వద్ద తాత్కాలికంగా కొద్ది రోజుల కొరకు గ్రంథాలయం కొరకు తీసుకొని దానిలో నిర్మాణాలు చేపట్టినట్లయితే ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు అవుతుంది, ఈ చర్య మున్సిపల్ చట్టం లోని సెక్షన్ 124 (బడ్జెట్ నిధుల కేటాయింపు), సెక్షన్ 276 (ప్రజా ఆస్తుల పరిరక్షణ) కు వ్యతిరేకంగా ఉంటుంది. మున్సిపల్ అధికారులు కూడ మున్సిపల్ కౌన్సిల్ ను తప్పుదోవ పట్టించి ఎజెండాలో పొందుపర్చడం వల్ల ఈ రోజు కౌన్సిల్ కు కూడ చెడ్డపేరు రావటం జరుగుతుంది. ఈ రకంగా మున్సిపల్ ఉద్యోగులు సాధారణ నిధులను ఎక్కడెక్కడ వెచ్చించారో తెలియదు, కావున, సాధారణ నిధులను ప్రజలు కట్టిన ట్యాక్సు ద్వారా వచ్చిన నిధులు కావున ప్రజల సౌకర్యార్థం పట్టణంలో మరియు ప్రభుత్వం కు సంబంధించిన ఆస్తులలో మాత్రమే ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలందరి పక్షా నా మనవి .

## అర్హుల ఎంపికలో ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు

గార్ల, మే17 ప్రభాతవార్త:

ఇంధిరమ్మ ఇండ్ల అందించడంలో అర్హులైన నిరుపేదల ఎంపిక పారదర్శకంగా వ్యవహరిస్తామని నమ్మబలికి అనర్హులను ఎంపిక చేస్తు పార్టీ ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, జడ సత్యనారాయణ అన్నారు. అర్హులైన వారికే ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తు పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల ఎదుట దర్నా కార్యక్రమం చేపట్టి తహశీల్దార్, ఎంపిడిఓ,లకు వినతి పత్రాలు అందించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ప్రజాపాలన ప్రభుత్వం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించడంలో పారదర్శకంగా వ్యవహరిస్తామని గొప్పలు చెప్పుకుంటు గత బిఆర్ఎస్ ప్రభుత్వంను తలదన్నే విధంగా ఏకపక్షంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఇంధిరమ్మ ఇండ్ల ఎంపిక పార్టీ కార్యకర్తలకు కేటాయిస్తు ఇండ్లులేని అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా గ్రామసభల సమక్షంలో ఎంపిక చేయాలని, అలాకాకుండా మండలంలో అర్హుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, వీటి సమగ్రమైన విచారణ జరిపి అర్హులకే ఇండ్లు కెటాయింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

కొడిమ్యాల, ప్రభాతవార్త:





కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ రోజున నిర్వహించబోతున్న హిందూ ఏక్తాయాత్ర పోస్టర్లు శనివారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయంలో చొప్పదండి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శ్రవణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే హిందూ వ్యక్తాయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. హిందువులను ఐక్యంగా ముందుకు నడపాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి ఆవిష్కరణ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి అంకం జనార్దన్, భాజపా నాయకులు నాంపల్లి రాజేశం చెన్న దేవయ్య, అంకం మహేందర్, ఐల్ల రమేష్, భోగ రాకేష్, కాయిత రమేష్, ఆంజనేయులు, హనుమాన్ దీక్ష పరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రికి వినతి

గార్ల , మే17 ప్రభాతవార్త:

యేండ్ల తరబడి రాంపురం, మద్దివంచ గ్రామపంచాయితీల పరిధి గ్రామాల ప్రజలకు మండలకేంద్రానికి వెళ్ళడానికి సరియైన రహదారి మార్గం లేక అష్టకష్టాలు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలోనైనా రాంపురం గ్రామసమీపంలోని పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల కష్టాలను తొలగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరారు.

# చొప్పదండి వార్త



## హనుమాన్ దీక్షపరుల నగర సంకీర్తన

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో హనుమాన్ దీక్ష పరుల నగర సంకీర్తన అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం హనుమాన్ దీక్షపరులు భక్తి ప్రపత్తులతో ఊరేగింపుగా బయలుదేరి పట్టణంలోని పురవీధుల గుండా వారి ర్యాలీ కొనసాగింది. జైశ్రీరామ్ జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ భక్తులు నినాదాలు చేస్తూ పురవీధుల గుండా శోభయాత్రను కన్నుల విందుగా కొనసాగించారు. పట్టణంలోని అన్ని ఆలయాల గుండా ఈ శోభాయాత్ర కొనసాగింది. హనుమాన్ దీక్షపరుల భక్తులకు ఆలయాల అర్చకులు ఆశీర్వచనాలను అందజేశారు .అనంతరం పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## హనుమాన్ భక్తులకు మజ్జిగ పంపిణీ

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హనుమాన్ దీక్షపరుల భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు.ప్రతి సంవత్సరం చొప్పదండి హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహిస్తారు .ఈ నేపథ్యంలో హనుమాన్ స్వాములవారికి చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున మజ్జిగ పంపిణీ చేశారు. గత 4 సంవత్సరాల నుండి ఈ నగర సంకీర్తన రోజు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జిట్ట కుమార్,మహేశుని మల్లేశం, మహమ్మద్ చాంద్ పాషా, గంగురాజు, రసీమాన్ సింగ్ మరియు హనుమాన్ దీక్షపరులు తదితరులుపాల్గొన్నారు.

## ఆలయ గోవులకు గడ్డి కట్టల వితరణ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ గోవులకు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఏం మేరకు మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ దీవెన దంపతులు వారి కుమారుడు సుంకే దీక్షిత్ గడ్డి కట్టలను వితరణగా అందజేసి అమ్మవారి కృపకు పాత్రులైనారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు వారికి ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ గోవులకు ఆహారాన్ని అందిస్తే మంచి సిద్ధిస్తుందని తెలిపారు మరికొందరు దాతలు ముందుకు వచ్చి గడ్డి కట్టలు గాని తౌడు పళ్ళు పిండి ఇతర గోవు తినే వస్తువులు ఇవ్వాలని కోరారు.

# ఆపరేషన్ సింధూర్‌తో భారత శక్తి ప్రపంచానికి చాటింది

## జిల్లా ఐఎంఏ ఆధ్వర్యంలో వేములవాడలో ఘనంగా తిరంగా ర్యాలీ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





భారత రక్షణ శక్తిని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా ముగియడంతో దేశవ్యాప్తంగా దేశభక్తి పరవశం నెలకొంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలో జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా దేవాలయ వీధి మార్గాల్లో సాగి, రాజన్న ఆలయ ప్రధాన ద్వారం ముందు ముగిసింది. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, నర్సులు, లయన్స్ క్లబ్ సభ్యులు, న్యాయవాదులు, అవోపా మరియు సామాజిక కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి చేతుల్లో జాతీయ పతాకాలు లలాటాన్ని తాకుతుండగా, 'వందే మాతరం', 'జైహింద్' నినాదాలతో వాతావరణం దేశభక్తి స్ఫూర్తితో మార్మోగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యులు మాట్లాడుతూ "భారత సైన్యం చూపించిన సాహసం, సమర్థత దేశాన్ని గర్వపడేలా చేసింది. దీనిని అభినందిస్తూ ఈ ర్యాలీని నిర్వహించాం అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో భారత జాతి ఖ్యాతి ప్రపంచాన్ని చాటిందని వారు అభిలా షించారు. దీంతో దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికులకు వందనం చెప్పే కార్యక్ర మంగా ఈ ర్యాలీ నిలిచింది. ఈ కార్యక్ర మంలో డాక్టర్ శ్రీనివాస్ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అభినయ్ ఐఎంఎస్ సెక్రటరీ డాక్టర్ పద్మలత, సీనియర్ వైద్యులు డాక్టర్ మనోహర్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ అనిల్, డాక్టర్ సంతోషారి, డాక్టర్ సంధ్య, డాక్టర్ తిరుపతి డాక్టర్ ప్రదీప్ డాక్టర్ సింధు, డాక్టర్ మహేందర్, డాక్టర్ వర్షా రెడ్డి డాక్టర్ రాజేందర్, డాక్టర్ కీర్తి ప్రియ డాక్టర్ సంధ్య లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్ శ్రీనివాస్ అవోప ప్రెసిడెంట్ మహేష్ అడ్వకేట్ సభ్యులు కిషోర్ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ కటకం జనార్దన్, నిమ్మిశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ వార్త

## హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలి

చందుర్తి మే 17 ప్రభాతవార్త:



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన చేపట్టనున్న హిందూ ఏక్తా యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మండల పార్టీ అధ్యక్షులు మొకిలే విజయేందర్ అన్నారు, కార్యక్రమం విజయవంతం కోసం చందుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ అధ్యక్షతన హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు, హిందూ ఏక్తా యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ రాకేష్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, యువ మోర్చా అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్, నాయకులు చిలుమల హనుమయ్య చారి, పత్తిపాక శ్రీనివాస్, మట్కామ్ మల్లేశం, చింత కుంట సాగర్, తోట శంకర్, బద్దం తిరుమల్ రెడ్డి, బోరుగాయ్ తిరుపతి, కూతురు మహేందర్ రెడ్డి, చిర్రం తిరుపతి ,ఎల్లల తిరుపతి రెడ్డి, పేరుక రంజిత్, పర్శరాములు, శ్రీహరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనలో ప్రోటోకాల్ ఉల్లంఘించారు

## సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం ఇంది రమ్మ ఇండ్ల శంకుస్థాపన, భూ భారతి పై సమీక్ష సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్ లు రాగా ఇందిరమ్మ ఇండ్ల శిలాఫలకాలపై పేరు లేకపో వడంతో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం అసహనం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం సెస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రారంభోత్సవ శిలాఫలకంపై తన పేరు ఉండాలని, 2023 జీవో ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన సెస్ డైరెక్టర్ల పేర్లను మండలంలో ఎలాంటి ప్రారంభోత్సవాలు జరిగిన శిలాఫలకాలపై తప్పకుండ పేరు మెన్షన్ చేయాలని జీవో ఉన్నప్పటికిని కాంగ్రెస్ ప్రభుత్వం మరియు అధికా రులు తన పేరును ఉద్దేశపూర్వకంగానే శిలాఫ లకంపై పొందుపర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీ అయినందుకే తన పేరును శిలాఫలకంపై రాయలేదని అన్నారు. ఇకముందు ఇలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగితే




సహించేది లేదని, తన పేరును రాయకుండా శిలాఫలకం ఏర్పాటు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ముందస్తు అరెస్టులు శోచనీయం

### మాజీ సర్పంచుల సంఘం నాయకులు అంజయ్య

చందుర్తి,మే 17(ప్రభాతవార్త:



తమ పెండింగ్ బిల్లుల సమస్యల పరిష్కారానికై హైదరాబాద్ బయలు దేరుతున్నారన్న సమాచారంతో తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు దుమ్ము అంజయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంద ర్భంగా అంజయ్య మాట్లాడుతూ ముం దస్తు అరెస్టులు శోచనీయమని అన్నారు, ఏడాదిన్నర కాలంగా తమ పెండింగ్ బిల్లులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ నిర్బంధాలు, అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిదే లక్ష్యంగా అన్ని హంగులతో అప్పుచేసి గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి కృషిచేసిన మాజీ సర్పంచులకు చివరికి ఆవేదనని మిగిలిందని వాపోయారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులను నిరసిస్తూ రానున్న రోజుల్లో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## అకాల వర్షం.. రైతులకు అపార నష్టం

### -తడిసి ముద్దయిన ధాన్యం -కొనుగోలు జాప్యంతోనే నష్టం

కొనరావుపేట,ప్రభాతవార్త:





కోనరావుపేట మండలంలో శనివారం తెల్లవారుజామున అకాల వర్షం కురి సింది సుమారు గంటపాటు భారీ వర్షం కురవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది రాత్రంతా ధాన్యాన్ని కాపాడు కోవడానికి కవర్లు కప్పుతో ఇబ్బందులు పడ్డారు. తూకం వేసిన బస్తాలు కూడా తడిసిపోయాయి కొనరావుపేట వెంకట్రావుపేట సుద్దాల మంగళ పల్లె తదితర గ్రామాల్లో దాన్యం నీటిలో మునిగి పూర్తయ్యాయి. శనివారం ఉదయం రైతులు నీటిని తొలగిస్తూ ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొనుగోలు జాప్యంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించాలని గ్రామాల్లోని రైతులు కోరుతున్నారు

## క్యాన్సర్‌తో మృతిచెందిన కారోబార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

చందుర్తి మే 17 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లి గ్రామ పంచాయతీ కరోబార్ కొమ్ము చరణ్ రాజ్(38) క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ గత బుధవారం మృతిచెందగా బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన పలువురు ఇప్పటికే ఆర్థిక సహాయాన్ని అందజేశారు, శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు బానాల రవీందర్ రెడ్డి, చంటి ఏసుదాసు, వట్టిమల్ల రవి, బద్దం దామోదర్ రెడ్డి క్వింటాల్ బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు,

## హనుమాన్ భక్తులకు బిక్ష ఏర్పాటు చేసిన తహసీల్దార్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని ఎల్లారెడ్డిపల్లె అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ భక్తులకు వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు తడిభిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. ముందుగా గురు స్వాములు పులి కోటయ్య, బేతి సతీష్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలను, తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. అనంతరం హనుమాన్ భక్తులకు వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్, ట్రైనీ ఎస్సై జగదీష్ రెడ్డి లు పాల్గొని తహసీల్దార్ గిరిబాబు తో కలిసి భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హనుమాన్ దీక్ష మూలంగా భక్తి భావం పెరుగుతుందని, హనుమాన్ భక్తులకు తడిభిక్ష ఏర్పాటు చేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మధిరలో భూగర్భ కేబుల్ వ్యవస్థతో విద్యుత్ సరఫరా

మధిర మే 17 ప్రభాతవార్త:

మధిర నియోజకవర్గ కేంద్రంలో భూగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా చేసే ప్రతిపాదనలకు అధికారులు సిద్ధం చేశారు. సుమారు రూ. 40 కోట్ల అంచనా తో తయారుచేసిన ఈ ప్రతిపాదనలను శనివారం ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తో పాటు జిల్లా యంత్రాంగం మధిరకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు అభివృద్ధి పనుల భూమి పూజలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క తన పర్యటనను ముగించుకొని హైదరాబాద్కు వెళ్ళవలసిన ఆయన మధిరకు చేరుకున్నారు.

# వ్యాయామం చెయ్యండి..ఆరోగ్యంగా ఉండండి

**జి.యంలు**

రామగిరి ప్రభాతవార్త:



ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని జి.యం. కార్యాలయం నందు నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, విశిష్ట అతిథిగా హెచ్.ఆర్.డి జనరల్ మేనేజర్ గుంజ పడుగు రఘుపతి హాజరై ప్రారంభించారు. ముందుగా రక్తపోటుపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన కర పత్రాలను ఆవిష్కరించి, ఉద్యోగులకు అందజేశారు. అనంతరం సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ విభాగాధిపతి డాక్టర్ కల్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయంలో పని చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు బి.పి, షుగర్ పరీక్షలు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిర్ణీత కాల వ్యవధిలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ, వైద్యుల సలహా మేరకు ఆహార అలవాట్లు పాటిస్తూ, వారు సూచించిన విధంగా ఔషధాలు వాడాలని కోరారు. ఆరోగ్యపరంగా ఏవైనా సమస్యలు తలెత్తితే నిరక్ష్యం చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. అలాగే ప్రతిరోజు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం లాంటి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్ కుమార్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం కార్యదర్శి గ్రంధి శ్రీనివాసరావు, ఎస్వోటు జియంలు బండి సత్యనారాయణ, బి.వి.సత్యనారాయణ, విభాగాధిపతులు పి.శ్రీనివాసులు, రామ్మోహన్, కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, నాగేశ్వరరావు, సుధాకర్, ఐలయ్య, డాక్టర్ రామకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాట తప్పితే సహించేది లేదు...మరమ్మత్తు పనులు నాణ్యతగా చేయాలి

**పాడైన వస్తువులు కొత్తవి కొనివ్వాలి**
**నాగేపల్లి సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది**
**సింగరేణి సేకరించాలి**
**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్**
**పూదరి సత్యానారాయణగౌడ్**

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణి బ్లాస్టింగ్ విధ్వంసంతో నాగేపల్లిలో దెబ్బతిన్న ఇండ్లను పూర్తి స్థాయిలో సర్వే చేసి మరమ్మత్తు పనులను నాణ్య తగా చేపట్టాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు అధ్య క్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలులు డిమాండ్ చేశారు. శనివారం దెబ్బతిన్న ఇండ్లను, సింగరేణి మరమ్మత్తు చేపట్టిన ఇండ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ బ్లాస్టింగ్ విధ్వంసం జరిగిన రోజున బాధితులకు న్యాయం జరుగాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థులంతా రోడ్డెక్కి దిగ్బంధం చేస్తే పోలీసు అధికారులు సింగరేణి ఆర్జీ3 జీఎం సుధాకర్‌రావును తీసుకువచ్చి హామీ ఇప్పించారని తెలిపారు. అందులో భాగంగా తప్పంతా తమదే అని క్షమించమని కోరడంతో పాటు దెబ్బతిన్న ఇండ్లన్నింటిరీ మరమ్మత్తు చేపడుతామని, ఒక రేకు పగిలితే మొత్తం రేకులు కొత్తవి వేసి మరమ్మత్తు చేయడంతో పాటు దెబ్బతిన్న వస్తు వులను కొత్తవి కొనిస్తామని మాటిచ్చారన్నారు. కానీ ప్రస్తుతం మరమ్మత్తు పనులు నాసిరకండా ఉంటున్నాయని, దెబ్బ తిన్న వాటి స్థానంలో మాత్రమే కొత్తవి వేస్తామని కొర్రీలు పెడుతున్నారని వారు ఆరోపించారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం కొత్తవి కాకుండా రిపేర్ చేయిస్తామంటు న్నారని మాట తప్పితే కోర్టుకీడుస్తామని హెచ్చరించారు. జీఎం హామీ ఇచ్చిన రోజున నాగేపల్లి గ్రామ ప్రజలు మంచితనంతో జీఎంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయాలని కోరలేదని, కానీ జీఎం మాత్రం మాట నిలబెట్టుకోకుండా బేరాలు అడుతున్నారని, ఇలాగే పూర్తి స్థాయిలో నాణ్యతగా మరమ్మత్తులు చేపట్టడంతో పాటు వస్తువులు కొత్తవి కొనివ్వకపోతే సింగరేణిపై కోర్టులో ప్రైవేట్ కేసు వేసి క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కాలువ



మళ్లింపు పనులను తక్షణం నిలిపివేయాలని, సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది కాబట్టి సింగరేణి సీ బ్లాక్‌ను సేకరించి సీ బ్లాక్ ప్రజలకు పునరావాసం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బాధ్యతంతా నాదే అని వ్యక్తిగతంగా హామీ ఇచ్చిన ఏసీపీ రమేష్ ఈ పనులన్నీ పూర్తయ్యే వరకు తన బాధ్యతను గుర్తుంచుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు వేగోలపు శ్రీనివాస్, చిట్టెంపల్లి అనిల్, కొండవేన ప్రభాకర్, కొండవేన సుధాకర్, చంటి, సంతు, మల్యాల సారయ్య, మల్యాల బాపు, కలవేన వెంకటేష్,మల్యాల శ్రీనివాస్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తా

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకారం అందిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పలువురు బాధితులకు ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే సంజయ్ అందచేశారు. ఈసందర్బంగా పట్టణానికి చెందిన గంధం సంజన కు మంజూరైన ఒక లక్ష రూపాయలు,కూన నర్సమ్మ కు మంజూరైన రూ. 1,10,000/ విలువగల ఎల్ఓసి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బంగారుకాళ్ళ కిషోర్, ఎనగందుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్య విధాన సవరణ కమిటీ సభ్యుడు గంగాసాగర్ కు సన్మానం

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



జాతీయ వైద్య విధాన సవరణ కమిటీ సభ్యులుగా ఎన్నికైన డా. గంగాసాగర్ ను శనివారం పట్టణంలో బెజ్జారపు శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వైద్య వృత్తినే దైవంగా భావించి మెట్ పల్లి పట్టణంలో ఇక్కడే ఎన్నో సమస్యలతో ఉన్న చిన్నారులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించి ఎన్నో వేలమంది పిల్లలకు ఆయువుపోసి ప్రాణదాతగా నిలుస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో అవుట్ల లక్ష్మణ్,అబ్దుల్ హాఫీజ్, తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తరు

**-బూడిద గణేష్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం పోతారం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని కూలీలతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని గ్రామ సభలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు కానీ ఏ గ్రామంలో ఒక్క కూలి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఇంకెప్పుడు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు అలాగే ఉపాధి కూలీలకు నెలల తరబడి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చే కూలి కూడా పడడం లేదని ఉపాధి సమస్యల పరిష్కారానికి ఈనెల 20న మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ప్రభుత్వ విప్ అడ్లూరి

**లక్ష రూపాయల ఎల్ఓసి అందజేత**

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలం లోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన రెడ్డిమల్ల విజయ్ కుమార్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ వారి కుటుంబ సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కలువగా వారి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని పేద కుటుంబానికి అండగా నిలిచి నిమ్స్ ఆసుపత్రి నుండి అయిన లక్ష రూపాయల విలువ గల ఎల్ ఓసిని అందించడం జరిగింది. కాగా నిరుపేద కుటుంబానికి అండగా నిలిచెన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండేటి గోపిక,జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోమిశెట్టి రమేష్,గాజుల విజయ్,గెల్లు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం

**- నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...**

**- గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో ముందుకు తీసుకువెళ్తాం..**

**- గోదావరి నదిపై నావిగేషన్ అధ్యయనం చేపట్టాలి...**

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

*కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి రోడ్డు, రైల్వే, ఎయిర్ మరియు జల రవాణా వ్యవస్థలు అవసరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు విద్యుత్ ఉప కేంద్రాలు మరియు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం మరియు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని అలాగే పోలవరం, సమ్మక్క సారక్క, అన్నారం, సుందెల్ల మరియు కాళేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయినవి కాబట్టి నావిగేషన్ అధ్యాయనం చేపట్టి జల రవాణా కు ప్రణాళికలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ని కోరారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాల వలన అనుమతులు లభించలేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు త్వరలోనే మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాలో నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకి ఏది అవసరమో వాటిని అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి తెలిపారు.

సీతారామ ప్రాజెక్ట్ సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ ఈ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు మరియు ఉద్యోగులు వారి అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి 6 విద్యుత్ ఉప కేంద్రాలు నిర్మించడమే లక్ష్యంగా ఈరోజు జిల్లాలో ఈ శంకుస్థాపనలు చేపట్టమని మంత్రి తెలిపారు. పామాయిల్ తోటలకు లోవెల్టేజీ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనులు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారధ్యంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారు అన్నారు. ఒక మాట చెప్పగానే దానిపై అధ్యయనం చేసి, పరిశీలించి దానికి కావలసిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి అనుమతులు తీసుకుంటున్న డైనమిక్ కలెక్టర్ ఉండటం ఈ గిరిజన ప్రాంతం అదృష్టం అని మంత్రి కొనియాడారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొరకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ప్రపంచవ్యాప్తంగా మన జిల్లా విద్యార్థులు రాణిస్తారని మంత్రి ఆకాంక్షించారు. త్వరలోనే ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# .రైతులు ఏలాంటి అందోళన చెందొద్దు : కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

**కొనుగోలు కేంద్రంలోని ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది**

**రైతులకు ఇబ్బందులు లేకుండా చూడండి**

*నెల్లికుదురు,మే 17, ప్రభాతవార్త*



అధికారులు అప్రమత్తంగా ఉండి,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.శనివారం మండల కేంద్రం నెల్లికుదురుతోపాటు మండలంలోని ఎర్రబెల్లిగూడెం,మదనతూర్తి వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.సందర్శనలో బాగంగా దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రిజిస్టర్లను,కాంటాలు పెట్టిన దాన్యాన్ని మిల్లులకు తరలించే విషయాన్ని పరిశీలించి,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడి గన్ని బ్యాగులు,దాన్య తడువకుండా చర్యలో బాగంగా టార్పలిన్లను అందుబాటులో ఉంచాలని,క్లస్టర్ అధికారులు,తహశీల్దార్ సంబంధిత కేంద్రాలను ఉదయం,మధ్యాహ్నం,సాయిత్రం మూడుసార్లు పరిశీలిస్తు సమస్యలు లేకుండా చూసుకోవాలని తగు సూచనలు,సలహాలు అందచేశారు.జిల్లా కలెక్టరేట్ లో దాన్యం కొనుగోల్లపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూంలో సమస్యల నివృత్తి కొరకు అదనపు అధికారి రెవిన్యు విరబ్రహ్మాచారీ అందుబాటులో ఉంటారని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి,జిల్లా ఉద్యానవన అధికారి జీనుగ మరియన్న,స్దానిక తహశీల్దార్ రాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు సరికాదు

**మెపా రాష్ట్ర కార్యదర్శి : చిల్ల నిరంజన్ ముదిరాజ్**

*దంతాలపల్లి మే 17 ప్రభాతవార్త*



మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కించపరిచేలా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చిల్ల నిరంజన్ ముదిరాజ్ అన్నారు మండల కేంద్రంలో విలేకరుల సమస్యలు ఎలా మాట్లాడుతూ రెడ్డివా .... ముదిరాజ్ వా? చెప్పాలి అని రాజేందర్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కులాంతర వివాహాలను రాజ్యాంగం చట్టబద్ధం చేసిన విషయాన్ని తెలుసుకోవాలని హితావు పలికారు. కులం పేరుతో వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం తప్పదన్నార్దు

# జిల్లా అభివృద్ధికి సహకరించాలి

**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**

*కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లాలో విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన మరియు హై లెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవ శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మల్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ. జిల్లాను అభివృద్ధి పదంలో నిలిపేందుకుగాను ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కొత్తగూడెం జిల్లా అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయని జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు గాను పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉన్నదని వాటిని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లాలో అటవీ భూమి అధికంగా ఉందని, పర్యాటకంగా అభివృద్ధిపరిచేందుకుగాను జిల్లాలో జూ పార్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పాస్ పోర్ట్ ఆఫీస్, ముర్రేడు వాగు రిటర్నింగ్ వాల్ల నిర్మాణం, కొత్తగూడెంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద క్రీడా మైదానం జిల్లాలో 25 ఎకరాలలో ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని , కేటీపీఎస్ లో ఉన్నటువంటి 24 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలని మిగతా కార్మికులకు ఐడి కార్డులు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రజలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, వాటితోపాటు జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.

# వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**- రోజుకు 2.2 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి... 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి.**

**- సమీక్ష సమావేశంలో చైర్మన్ ఎండీ ఎన్. బలరామ్.**

*కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:*



వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు. శనివారం (17వ తేదీ) ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మరియు పా శ్రీ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్ డి. ఎం సుభాని, డైరెక్టర్ సి పి పి శ్రీ మనోహర్ , జి.ఎం మార్కెటింగ్ శ్రీ ఎన్. వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వేర్వేరు చోట్లా రెండు రోడ్డు ప్రమాదాలు

*ఇనుగుర్తి ప్రభాతవార్త మే 17*



మండలంలో రెండు చోట్ల వేర్వేరు రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటన శనివారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మండల కేంద్రం నుండి నెల్లికుదురు వైపు వెళ్తున్న ఆటో పెట్రోల్ పంపు వద్ద అదుపుతప్పి పొలాల వైపు వెళ్ళింది ఎవరికి ఎలాంటి హాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు కాగా నరసింహుల పేట మండలంలోని పెద్దనాగారం కొనుగోలు కేంద్రం నుండి కేసముద్రం మిల్లుకు వాంకుడోత్ వీరన్న ధాన్యం బస్తాలు తరలిస్తున్న ట్రాక్టర్ చిన్ననాగారం వద్ద అదుపుతప్పి మోరీలో పడిపోయింది ఈ సంఘటనలో ఎవరికి హాని జరగకపోయినా ధాన్యం బస్తాలు చెల్లాచెదురుగా పడిపోయాయి

# వాటర్ ప్లాంట్‌లపై కానరాని అధికారుల తనిఖీలు?

**-పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు,?**
**-ప్యూరిఫైడ్ వాటర్ పేరిట మాయ, ?**
**-నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లను మూసివేయాలని కోరుతున్న ప్రజలు**

ఎండపల్లి,ప్రభాతవార్త:





ప్రస్తుతం రోజు వారి జీవన విధానంలో ప్రజలు ప్యూరిఫైడ్ వాటర్ తాగడానికి అలవాటు పడ్డారు, ఆరోగ్యం కోసం తాగుతున్న మినరల్ వాటర్ లో అసలు మినరల్స్ తగిన మోతాదులో లేకపోవడం వల్ల, రానున్న రోజుల్లో అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,మండలంలో కొన్ని గ్రామాల్లో నీటి శుద్ధి పేరిట దోపిడీ జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి.ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని తాగునీటి సరఫరా చేస్తున్నారు కొంతమంది అవకాశ వాదులుఅనుమతి లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న నీటి శుద్ధి కేంద్రాల (ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల)పై అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల.మండలంలో పలు గ్రామాల్లో నీటి శుద్ధి పేరిట దోపిడీ జరుగుతుంది. దీంతో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు సరఫరా చేసిందే శుద్ధి నీరు అన్నట్లుగా ఉంటుంది. వాటర్ ప్లాంట్ల యజమాన్యాలు బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బీఐఎస్) నిబంధనలు పాటించకుండా మినరల్‌వాటర్ పేరుతో మాయా జాలం చేస్తున్నారని, అసలు మినరల్ వాటర్ లో మినరల్స్ తగినంత మోతాదులో ఉండడం లేదని ప్రజలు అభిప్రాయప డుతున్నారు ప్రజా రోగ్యాన్ని దెబ్బతీసే నీటి వ్యాపారానికి కళ్లెం వేయాల్సి న స్థానిక సంస్థలు, ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు ఎక్కడా కానరావడం లేదనీ.తనిఖీలు చేపడితే ప్రజారోగ్యానికి రక్షణ కల్పించిన వారవుతారనే అభిప్రాయం వినిపి స్తున్నది.

### నిబంధనలకు నీళ్లు

నిబం ధనల ప్రకారం వాటర్ ప్లాంట్‌లలో ఎయిర్ కండిషనర్‌తో పాటు కెమికల్ ల్యాబ్ మైక్రో బయోలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది, బీఐఎస్ నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఉండాలి. ఇవే కాకుండా అధికారులు ప్రతి మూడు నెలలకోసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తి కరంగా ఉంటేనే లైసెన్స్‌లు ఇవ్వడం కానీ, అంతకు ముందు ఉంటే కొనసాగించడం వంటివి చేస్తారు. ప్లాంట్ నిర్వహణతో పాటు ప్యాకెట్లు, బాటిళ్లకు కూడా ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

### ఏం చేయాలి,ఎలా చేయాలి

బోరులో నీటిని ట్యాంకులోకి పంపి క్లోరినేషన్ చేయాలి. కొంత సమయం తర్వాత శాండ్ ఫిల్టర్‌లో శుభ్రం చేయాలి. తర్వాత కార్బన్ ఫిల్టర్స్, మైక్రాన్ ఫిల్టర్స్‌లో శుభ్రం చేసి రివర్స్ ఆస్మాసిస్ చేయాలి. మినరల్స్ ను జతచేసి ఓజోనైజేషన్ జరపాలి. అల్ట్రా వయోలెట్ రేడియేషన్‌తో శుద్ధిచేసి నమూనాలు తీయాలి. నమూనాలను మైక్రో బయోలజీ, కెమిస్ట్ ప్రయోగశాలలో పరీక్షి ంచాలి. ఆ తర్వాత క్యాన్‌లలోకి, బాటిళ్లలోకి తీసుకోవాలి.

### అనారోగ్యం బారిన ప్రజలు ?

రంగులేని నీరు కాస్తంత తియ్యగా ఉంటే చాలుననే ఉద్దేశ్యంతో శుద్ధ నీరు తయారీ కేంద్రాన్ని నడిపించేస్తున్నారు. నిబంధనల మేరకు నీటిని శుభ్రం చేయకుండానే విక్రయిస్తున్నారు. బాటిల్ నీటిని కొన్ని రెండు రోజుల్లోనే అందులో చిన్నచిన్న క్రిములు తయారవుతున్నాయి. ఈ నీటిని తాగడం తో వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని ప్రస్తుతం కొందరికి ఎముకల, పలు రకాల వ్యాధులకు కారణం అవుతున్నాయని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### నిత్యం వేలల్లో వ్యాపారం

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్యూరిఫైడ్ మంచినీటి పేరుతో ఒక రోజుకు వేలల్లో అక్రమ వ్యాపారం కొనసాగించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.మండల పరిధిలో పలు గ్రామాలతో పాటు, వివాహాది శుభకార్యాలకు, పలు హోటల్స్‌కు వ్యాపార వాణిజ్య సముదాయాలకి, ప్రభుత్వ ప్రైవేటు, కార్యాలయాలకు, గ్రామ పంచాయతీ ప్రజలకు మంచినీటిని ట్రాలీ ఆటోల ద్వారా పెద్ద పెద్ద డ్రమ్ములతో, క్యాన్‌లతో నీటిని సరఫరా చేస్తూ వేలల్లో అడ్డగోలు వ్యాపారం నిర్వహిస్తున్నారనీ, ప్రజలు చర్చించుకుం టున్నారు. ప్రజల దాహార్తిని ఆసరాగా చేసుకొని ఆర్థికంగా సొమ్ము చేసు కుంటూ మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు,మినరల్ వాటర్ ప్లాంట్స్‌కు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఉన్నాయా? లేవా? అవి శుద్ధ జలమా.. కదా అన్నది ప్రజలకు సందిగ్ధంగా మారింది.ఏదేమైనా ఇప్పటికైనా అధికారులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్ లపై తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆవాటర్ ప్లాంట్లను మూసి వేయాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో కాంగ్రెస్ నాయకుల మీద అక్రమంగా పెట్టిన కేసును కొట్టివేసిన కోర్టు

మంథని రూరల్ ప్రభాతవార్త:



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 2017లో పెద్దపల్లి జిల్లా రాఘవాపూర్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రజలు, రైతుల పక్షాన పరిహారం కోసం పోరాడిన సందర్భంగా అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా బసంత్ నగర్ పోలీసు స్టేషన్ లో పెట్టిన అక్రమ కేసులో విచారణలో భాగంగా ఈ రోజు నాంపల్లి కోర్టులో విచారణ జరిపిన అనంతరం కేసును కొట్టివేయడం జరిగింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ తీర్పుతో రాజ్యాంగ, న్యాయ వ్యవస్థలపై నమ్మకం బలపడిందని చెప్పారు. అప్పట్లో అన్నదాతలకు మద్దతుగా నిరసన చేసినందుకు 12 మందిపై అక్రమ కేసులు నమోదు చేశారని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఈ రోజు కోర్టులో ప్రభుత్వ సలహాదారు హర్కల వేణుగోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,టి జి ఇఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచె, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్, చొప్పరి సదానందం, ఇనుముల సతీష్, ఉప్పట్ల శ్రీనివాస్, ఈర్ల కొంరయ్య, పోలు శివ, స్వెన్గ రాజేష్, పోతర వేన క్రాంతికుమార్ లు హాజరైనారు.

## మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో భూభారతి కొత్త రెవెన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బుగ్గారం పర్యటనకు ముందు విశ్రాంతి తీసుకుంటున్న మంత్రిని ఎమ్మెల్యే సంజయ్ తో పాటు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కురిసిన వర్షం... తడిసిన ధాన్యం..

### ఆవేదనలో అన్నదాతలు

చందుర్తి మే 17 ప్రభాతవార్త:





శుక్రవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి రైతులు పండించిన వరి ధాన్యం తడిసి ముద్దయింది, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కొను గోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతుల ఆవేదనకు అంతులేకుండా పోయింది, చందుర్తి మండలంలో మల్యాల ,రామన్నపేట, కట్టలింగంపేట, లింగం పేట, ఆశిరెడ్డిపల్లె, చందుర్తి నర్సింగాపూర్ , రామన్న పేట, బండపల్లి తదితర గ్రామాలలో కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా తడిసి పోవడంతో అన్నదాతలు ఆవేదనకు గురయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నెలలు గడుస్తున్న , తూకం వేయడంలో జాప్యం తో పాటు ధాన్యాన్ని తరలించడంతో నిర్లక్ష్యం చేయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుం దన్నారు. కొన్ని గ్రామాల్లో వర్షానికి ధాన్యం కొట్టుకుపోవడం జరిగింది అన్నారు, కొన్ని గ్రామాల్లో కురుస్తున్న వర్షాలకు ధాన్యం మొల కెత్తింది, బండపల్లి గ్రామంలో మొలకెత్తిన ధాన్యా న్ని రైతు మనోహర్ రెడ్డి చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులకు స్పందించి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, తడిసిన ధాన్యాన్ని కొ నుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## వైభవంగా పెద్దమ్మ బోనాల పండగ

**- హాజరైన ప్రణవ్**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో బుధవారం నుండి శుక్రవారం రాత్రి వరకు ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వైభవంగా జరిగింది. దీనికి అతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరు కాగా ముదిరాజ్ కుల పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన పెద్దమ్మను దర్శించుకున్నారు.

**- ముదిరాజులకు పెద్దమ్మ ఆశీస్సులుండాలి**

ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ముదిరాజులకు ఉండాలని ప్రణవ్ ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున్న జరుపుకున్న ముదిరాజు కులస్తులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు చొప్పరి సారయ్య, ఉప్పర్వైన రవి, చొప్పరి సంపత్, ఇడుమాల శ్రీనివాస్, హరీష్, పుట్ట సంపత్, నర్సయ్య, మొగిలి, నర్సయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో కుంకుమార్చన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రం లోని శివాలయం లో నిర్వహిస్తున్న ద్వాదశ జ్యోతిర్లింగ,సహిత మానసదేవి,సంతాన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్స వాలలో భాగంగా వేద పండితులు శ్రీపెళ్లి బ్రహ్మచారి,రెవెల్లి తిరుపతి చారి,ఎదులాపురం భాస్కరాచారిల వేదమంత్రోచ్చారణ నడుమ శనివారం ఉదయం సుప్రభాతసేవ,వేదపారాయణం గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. సాయంత్రం విగ్రహాల యాగశాల ప్రవేశం పంచామృతా భిషేకం,జలదివాసం అష్టదిగ్బంధనం హోమం నిర్వహించారు. అనంతరం మహిళలచే భక్తిశ్రద్ధలతో కుంకు మార్చన నిర్వహించారు. ఈకార్య క్రమంలో ఆలయ వ్యవస్థాపకులు నీలి రాయమల్లు, గ్రామప్రజలు, భక్తులు పాల్గొన్నారు